## అన్న క్యాంటీన్లో అల్పాహారం చేసిన కమీషనర్



**నరసాపురం,మేజర్‌న్యూస్ :**మున్సిపల్ కమిషనర్ యం.అంజయ్య మున్సిపల్ కమిషనర్ ఎం.అంజయ్య మంగళవారం అన్న క్యాంటీన్‌ను పరిశీలించారు. అల్పాహారం చేసి నాణ్యతను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వంరూ 5లకే అల్పాహారం, భోజనం పేదల కోసం అందిస్తుందనిదానినిసద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉదయం 7.30నుంచి 10 గంటల వరకు టిఫిన్ అందుబాటులో ఉంటుందని,మధ్యాహ్నం 12.30 నుంచి 3 గంటల వరకు భోజనాన్ని అందిస్తారని,రాత్రి 7.30 నుంచి 9 గంటల వరకు డిన్నర్ ఉంటుంది అన్నారు.అన్న క్యాంటీన్‌లో పనిచేస్తున్న సిబ్బందికి పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈకార్యక్రమంలో ఇంజనీరింగ్, శానిటేషన్ ,సచివాలయ సిబంది సిబ్బంది పాల్గొన్నారు.


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా

బుధవారం,22 జనవరి 2025 | 8 పేజీలు


## విశాఖ ఉక్కుపై
# మాట నిలబెట్టుకున్న సీఎం

- స్టీల్ ప్లాంట్‌కు నిధులు సాధించడం కూటమి ప్రభుత్వ విజయం
- 6 నెలల్లోనే రాజధాని, పోలవరం పనులు సాగడం ప్రభుత్వ ఘనత - రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి వెల్లడి



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణ నిరోధించడం కూటమి ప్రభుత్వం సాధించిన చారిత్రాత్మక విజయమని రాష్ట్ర గృహ నిర్మాణ,సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారథి పేర్కొన్నారు. ఏలూరు కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో మంగళవారం పాత్రికేయుల సమావేశంలో మంత్రి పార్థసారథి మాట్లాడుతూ 7.3 మిలియన్ టన్నుల ఉక్కు ఉత్పత్తి సామర్థ్యంతో లక్షకు పైగా ప్రజలకు ఉపాధి అందిస్తూ, 22 వేల ఎకరాలలో నిర్మించిన విశాఖ ఉక్కు కర్మాగారం తెలుగు ప్రజల సెంటిమెంట్ అన్నారు. విశాఖ ఉక్కు-ఆంధ్రుల హక్కు అంటూ తెలుగు ప్రజల పోరాట ఫలితంగా ఏర్పడిందని, ఈ ఉద్యమంలో 30మంది తమ ప్రాణాలను త్యాగం చేశారన్నారు. విశాఖ ఉక్కు ఉద్యమం ఆ రోజుల్లో అతిపెద్ద ఉద్యమమన్నారు. 1992 లో ప్రారంభమైన విశాఖ ఉక్కు కర్మాగారం దేశ ఆర్థిక ప్రగతికి ఎంతగానో తోడ్పడుతుందన్నారు.కేంద్రప్రభుత్వం తననిర్ణయం విరమించుకోకుంటే విశాఖ ఉక్కు కర్మాగారాన్ని రాష్ట్ర ప్రభుత్వం నడపాలని 2021లోనే లోకేష్ ఉద్యమం చేశారన్నారు. గత ప్రభుత్వ హయాంలో పార్లమెంట్‌లో 22 ఎంపీల బలమున్న వైఎస్ఆర్సిపి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం మెడలు వంచుతామని ప్రగల్భాలు పలికి, ఎన్నో సార్లు ఢిల్లీ పర్యటనలు చేసి,రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టి తమ స్వంత ప్రయోజనాలు నెరవేర్చుకున్నారన్నారు.పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ పనులను పరుగులెత్తించడంతోపాటు ప్రాజెక్ట్ నిర్మాణానికి 12 వేల 500 కోట్ల రూపాయలు కేంద్ర ప్రభుత్వం సాధించడం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడునాయకత్వంతో కేంద్ర ప్రభుత్వం నమ్మకానికి తార్కాణమన్నారు. రాష్ట్ర ప్రజలపై,

- తరువాయి 2లో..



## డయాలసిస్ సెంటర్ పనులు పరిశీలించిన మంత్రి రామానాయుడు

**పాలకొల్లు,మేజర్‌న్యూస్:**వందపడకలప్రభుత్వఆసుపత్రిలో డయాలసిస్ ఏర్పాటు పనుల్లో రోగులకు మంచివైద్యం అందేలానాణ్యత ప్రమాణాలు పాటించాలని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. మంగళవారం పనులను పరిశీలించారు. డయాలసిస్ సెంటర్ కు అవసరమైన మంచినీటికి తలెత్తిన ఇబ్బందులను సంబంధిత ఇంజనీరింగు అధికారులు మంత్రి దృష్టికి తీసుకువెళగా పరిష్కార చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. పనుల్లో పరిశుభ్రత కనిపించాలనిసూచించారు.గత టిడిపి ప్రభుత్వంలో మంజూరైన రూ 12.60 కోట్లతో చేపట్టిన ఆసుపత్రి కొత్త భవనం నిర్మాణ పనులను మంత్రి పరిశీలించి ఇంజనీరింగు అధికారులకు,ఏజెన్సీకి మంత్రి

- తరువాయి 2లో..

## బిజెపి ఏలూరు జిల్లా అధ్యక్షుడిగా విక్రమ్ కిషోర్ రెండోసారి ఎన్నిక





**ఏలూరు,మేజర్‌న్యూస్:** భారతీయ జనతా పార్టీ ఏలూరు జిల్లా అధ్యక్షుడిగా సిహెచ్ విక్రమ్ కిషోర్ రెండోసారి ఎన్నికయ్యారు మంగళవారం ఏలూరులోని బిజెపి కార్యాలయంలో సమావేశం జరిగింది. ఎన్నికలకు సంబంధించి సోమవారం నామినేషన్ ప్రక్రియ సాగింది. పలువురు సీనియర్ నాయకులు పోటీ పడ్డారు ఈ క్రమంలో అధిష్టానం సూచనల మేరకు విక్రమ్ కిషోర్‌ను మరోసారి జిల్లా అధ్యక్షుడిగా సూచించడంతో ఆయన పేరును ఎన్నికల పరిశీలకులు శ్రీదేవి కార్యకర్తల హర్షద్వానాల మధ్య ప్రకటించారు

ఈ కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామాంజనేయ చౌదరి, మాజీ ఎంఎల్ఏ అంబికా కృష్ణ తదితరులు హాజరై విక్రమ్ కిషోర్‌ను అభినందించారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం బిజెపి జిల్లా అధ్యక్షుడి విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు.

## బిజెపి ప.గో.జిల్లా అధ్యక్షురాలుగా ఐనంపూడి శ్రీదేవి





**భీమవరం,మేజర్‌న్యూస్:** బిజెపి ప.గో.జిల్లా అధ్యక్షురాలుగా ఐనంపూడి శ్రీదేవి ఎన్నికైయ్యారు ఆమెను కేంద్ర మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ బిజెపి రాష్ట్ర ప్రదాన కార్యదర్శి గారపాటి సీతారామంజనేయ్య చౌదరి తదితరులు శ్రీదేవిని అభినందించారు. ఆమె వివరాలు ఈ విధంగా ఉన్నాయి. పశ్చిమగోదావరి జిల్లా కంచుమర్రు వాస్తవ్యులైన కొత్తపల్లి రామరాజు, రంగమ్మ దంపతులకుకుమార్తెగా ఐనంపూడి శ్రీదేవి 1975డిసెంబర్ 12వ తేదీన జన్మించారు. తండ్రి వ్యవసాయం చేసేవారు. తల్లి గృహిణి,శ్రీదేవి పదవ తరగతి చదువుతుండగా వివాహం జరిగింది. వివాహా నంతరం ఇంటర్ డిగ్రీ ప్రైవేట్ గా పూర్తి చేశారు. వివాహం అనంతరం భర్త ఐనంపూడి రామరాజు వ్యాపార రీత్యా శ్రీదేవి కుటుంబం 15 సంవత్సరాలు ఫోటోగ్రఫీ వ్యాపార రంగంలో విదేశంలో (దుబాయ్) స్థిరపడ్డారు.వీరికి ఒక కుమారుడు,ఒక కుమార్తె కుమారుడు ఐనంపూడి హరీష్ వర్మ,బీటెక్ పూర్తి చేశారు. కుమార్తె ఐనంపూడి అశ్విని,ఎం.బి.బి.ఎస్ పూర్తి చేసి ప్రస్తుతం పీజీ చేస్తున్నారు. 2010 సంవత్సరంలో తిరిగి స్వదేశానికి వచ్చి ఫోటోగ్రఫీ వ్యాపారంగంలో (బాబాడిజిటల్ ల్యాబ్) కొత్త టెక్నాలజీని పరిచయం చేస్తూబాబా మేడంగా అందరికీ సుపరిచితులుగా పేరుగాంచారు. 2012వ సంవత్సరంలో అప్పటి భారతీయ జనతా పార్టీ జిల్లాఅధ్యక్షులు భూపతి రాజు శ్రీనివాస్‌వర్మ, పైడికొండల మాణిక్యాలరావు, కోడూరి లక్ష్మీనారాయణ, టీవీఎస్ వర్మ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీలో చేరి అనేక పదవులు అలంకరించి అందరిమన్ననలు పొందారు. సీనియర్ నాయకులు పాకా వెంకట సత్యనారాయణ,నాని తాతాజీ,జిల్లా పెద్దలు, సీనియర్ నాయకుల ప్రోత్సాహంతో

- తరువాయి 2లో..

# రూ.1లక్ష నగదు కాజేసిన వ్యక్తి అరెస్టు ,రిమాండ్



**ఏలూరు,మేజర్‌న్యూస్:** సంక్రాంతి సెలవుల నిమిత్తం ఇంటికి తాళాలు వేసి బంధువుల ఇంటికి వెళ్ళి తిరిగి వచ్చిన ఇంటి యజమాని తన బీరువాలోని 1 లక్ష రూపాయల నగదు అపహరణకు గురైనట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశాడు ఈ కేసులో నాలుగు రోజుల్లో రెండో పట్టణ పోలీసులు పురోగతి సాధించి పోగొట్టుకున్న నగదులో 40శాతం రికవరీ చేసి నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఏలూరు రెండో పట్టణ ఎస్ఐ రామకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం నగరంలోని చేపల తూము సెంటర్‌కు చెందిన గేదెల శ్రీనివాసరావు స్థానికంగా వెల్డింగ్ షాప్ నిర్వహిస్తూ భార్య పిల్లలతో కలిసి జీవిస్తున్నాడు ఈ క్రమంలో సంక్రాంతి సెలవుల నేపథ్యంలో ఈనెల 14వ తేదీన శ్రీనివాసరావు తన కుటుంబ సభ్యులతో కలిసి బంధువుల ఇంటికి వెళ్ళారు.

తిరిగి 16వ తేదీ ఇంటికి చేరుకోని చూసుకునేసరికి ఇంటి తలుపు పగలగొట్టి బీరువాలో ఉంచిన లక్ష రూపాయల నగదు అపాహరణకు గురైనట్లు గుర్తించారు. అదేరోజు రెండో పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీనిపై కేసు నమోదు చేసిన రెండో పట్టణ ఎస్ఐ రామకృష్ణ నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు ఏలూరు డిఎస్పి శ్రావణ్ కుమార్ నేతృత్వంలో అత్యధిక పరిజ్ఞానంతో ఏలూరు నగరంలోని పాముల దెబ్బకు చెందిన మింగి దుర్గాప్రసాద్ అనే పాత నేరస్తుని అదుపులకు తీసుకుని ప్రశ్నించగా అతను దొంగతనానికి పాల్పడినట్లు గుర్తించారు. మంగళవారం రాత్రి దుర్గాప్రసాద్ అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు న్యాయమూర్తి అతనికి 14 రోజుల రిమాండ్ విధించారు.

# ఆత్మనిర్భర్ పెట్టుబడిదారునిగా విద్యార్థులకు అవగాహన



**తణుకు,మేజర్‌న్యూస్:**సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్ లిమిటెడ్ ఇన్వెస్టర్స్ ప్రొటెక్షన్ ఫండ్ భారత దేశంలోని పెట్టుబడిదారులకు ఆర్థిక పెట్టుబడుల పట్ల అవగాహన కల్పించి ప్రోత్సహించు కార్యకలాపములు నిర్వహించుటకు నిర్దేశించిన సంస్థ. మంగళవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తణుకు పట్టణంలో విద్యార్థులకు పెట్టుబడి గురించి అవగాహన కలిగించు కార్యక్రమం నిర్వహించింది. ఈ అవగాహన సదస్సును స్థానిక ఎస్‌కెఎస్‌డి మహిళా కళాశాలలో నిర్వహించారు. ఈ సదస్సులో విద్యార్థులకు ఆర్థిక పెట్టుబడులపైన అవగాహన పెంపొందించుటపై దృష్టి సారించి, పెట్టుబడిదారులకు పెట్టుబడులకు సంబంధించి నిర్ణయాలు తీసుకునే సాధికారతను కలిగించటమే కాక, పెట్టుబడి ప్రధాన సూత్రాలను విద్యార్థులకు వివరించటం జరిగినది. ప్రధానంగా అందరికి అర్థం అయ్యే రీతిలో ఈ కార్యక్రమం తెలుగు బాషలో వక్తలు నిర్వహించటం వలన ప్రాంతీయ పెట్టుబడిదారులకు అత్యంత సులభంగా పెట్టుబడులు అండ్ డిపాజిటరీ సేవల ప్రాథమిక అంశాలు అర్థం చేసుకునే వీలు కలిగినది. ఈ సదస్సుకు పెద్ద సంఖ్యలో విద్యార్థులు హాజరయ్యారు. పెట్టుబడిదారులకు క్యాపిటల్ మార్కెట్‌లో అవగాహన కలిగించటంలోను, మార్కెట్ సంక్లిష్టతలను పరిశోధించుటలోను కీలక పాత్ర పోషిస్తుంది. పెట్టుబడిదారులను ఆత్మనిర్భర్ పెట్టుబదిదారునిగా తీర్చిదిద్దుతకు కావలసిన పరిజ్ఞానం ,నైపుణ్యాతలను అందించాలనే లక్ష్యంతో ఈ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తుంది.

# రహదారి భద్రత నియమాలపై అవగాహన ఎంతో అవసరం



**ఏలూరు,మేజర్‌న్యూస్:** ప్రతి విద్యార్థి భవిష్యత్తు ఉన్నతికి చదువు ఎంత అవసరమో, రహదారి భద్రత నియమాలపై అవగాహన అంతకు మించి అవసరమని అసిస్టెంట్ మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ అజ్మీరా బద్దు అన్నారు. జాతీయ రహదారి భద్రతా వారోత్సవాల్లో భాగముగా మంగళవారం సత్రంపాడులోని ఆదిత్య డిగ్రీ కలశాల విద్యార్థులకు,సిబ్బందికి రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అజ్మీరా బద్దూ మాట్లాడుతూ డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనము నడపడం నేరమే కాకుండా,రహదారి నియమ నిభందనలు పాటించకపోవడం వాహన చోదకులతో పాటూ ఇతరుల ప్రాణాలకు కూడా ప్రమాదమన్నారు. సమారిటన్‌లా గురించి విద్యార్థులకు వివరించారు.

రాష్ డ్రైవింగ్, ట్రిపుల్ డ్రైవింగ్ చేయరాదని, అలాగే 18 యేళ్లు నిండిన ప్రతి విద్యార్థి డ్రైవింగ్ లైసెన్స్ ను తప్పక పొందాలని, లైసెన్స్ ఆన్ లైన్ ద్వారా లైసెన్స్ పొందే ప్రక్రియను విద్యార్థులకు తెలియచేయగా విద్యార్థులందరూ ఆసక్తిగా తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వంగా వెంకటేశ్వరరావు,ఏలూరు అసిస్టెంట్ మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్లు అజ్మీరా బద్దు, ఎస్.జగదీష్ బాబు, నెహ్రు, జి. స్వామి, కళ్యాణి, నరేంద్ర బాబు, ప్రజ్ఞ, పాల్గొన్నారు.

# మండల స్థాయి క్రీడోత్సవాలు ఘనంగా నిర్వహణ

**ఎటపాక,మేజర్‌న్యూస్ :** మంగళవారం అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలంలో మండల స్థాయి క్రీడలు 21, 22 తేదీలలో భాగంగా మొదటిరోజు ఆశ్రమ ఉన్నత పాఠశాల నల్లకుంట నందు క్రీడా ఉత్సవాలు ఘనంగా ప్రారంభించడం జరిగింది. ఈ ఉత్సవాలలో ముఖ్య అతిథిగా కారం సుబ్బారావు మెజిస్ట్రేట్ మరియు తహసిల్దారు పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి జాతీయ జెండానుఎగరవేశారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు తాటి సీతారాములు క్రీడా జెండాను ఎగరవేసి లాంఛనంగాకార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కారం సుబ్బారావు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థుల యొక్క మానసిక ఉల్లాసం, శరీరాన్ని ధృడంగా ఉంచడానికి క్రీడలు ఎంతో దోహదం చేస్తాయని అన్నారు.ఈ క్రీడా పోటీలలో స్నేహపూర్వక వాతావరణం తో ఆటలాడి మీ పాఠశాలకు గుర్తింపును తీసుకురావాలని విద్యార్థులను కోరారు.ఈ కార్యక్రమంలో మండలంలోని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మరియు ఫిజికల్ ఎడ్యుకేషన్ ఉపాధ్యాయులు, కణితి శేఖర్, సున్నం లక్ష్మి, సత్యనారాయణ, ఆట రాష్ట్ర కార్యదర్శి పూసం శ్రీను, కాక రాజు, బద్ది ప్రసాదు, పొడియం విజయ్, సోడే నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అత్యవసరంగా పుష్కర పునర్నిర్మాణం కోసం ముఖ్యమంత్రికి లేఖ

**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** తాళ్లూరు గ్రామంలో నిర్మించిన శ్రీ తోట వెంకటాచలం పుష్కర ఎత్తిపోతల పథకం పునఃనిర్మాణం చేపట్టి సిమెంట్ పైప్ లైన్ తీసివేసి ఎమ్మెస్ ఐరన్ పైప్ లైన్ వేయడంతో పాటు ట్రాన్స్ఫార్మర్లు, మోటార్లు రిపేర్ చేసి రైతన్నలకు వచ్చే ఖరీఫ్ పంటకు సాగునీరు అందివ్వాలని ఎన్నికల ముందు ఇచ్చిన మాట నిలబెట్టుకొని రైతన్నలను ఆదుకోవాలని పాటంశెట్టి సూర్యచంద్ర గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి, గౌరవ శాసనసభ్యులు శ్రీ జ్యోతుల నెహ్రూ గారికి, గౌరవ పార్లమెంట్ సభ్యులు శ్రీ తంగెళ్ల ఉదయ శ్రీనివాస్ గారికి, గౌరవ నీటిపారుదల శాఖ మాత్యులు నిమ్మల రామానాయుడు గారికి, గౌరవ జిల్లా కలెక్టర్ వారికి రైతులందరి పక్షాన రిజిస్టర్ పోస్ట్ ద్వారా మెయిల్, ఫ్యాక్స్ ద్వారా తక్షణ సమస్య పరిష్కారం కోసం వినతి పత్రాలు సమర్పించడం జరిగిందని పాటంశెట్టి సూర్యచంద్ర తెలిపారు. సిమెంట్ పైపులు బయటకు తీసి ఎమ్మెస్ ఐరన్ పైపులు వేసే ప్రక్రియలో ప్రస్తుతం భూమిలో ఉన్న 2100 సిమెంట్ పైపులను భద్రంగా బయటకు తీసి నియోజకవర్గంలో రైతుల పంట పొలాలకు రాకపోకలకు అనుకూలంగా ఉండటానికి పైపు కల్వర్టులు నిర్మించాలని కూడా లేఖలో కోరారు.

# విశాఖ ఉక్కుపై మాట నిలబెట్టుకున్న సీఎం

మొదటిపేజి తరువాయి

ముఖ్యమంత్రి నారాచంద్రబాబు పాలనా దక్షతపై నమ్మకంతో ఇటీవల విశాఖపట్టణంలో 2.08 లక్షల కోట్ల రూపాయల పెట్టుబాటులతో వివిధ పనులకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శంఖుస్థాపనలు చేయడం, పారిశ్రామిక పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్ సరైన గమ్యమని ప్రధానమంత్రి నమ్మకానికి నిదర్శనమన్నారు. విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణ విషయంలో కేంద్ర ప్రభుత్వం తన నిర్ణయాన్ని పునరాలోచించి,11 వేల 400 కోట్ల రూపాయల ప్రత్యేక అందించినందుకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ ,హోమ్ మంత్రి అమిత్ షా,ఉక్కు శాఖ మంత్రికి పార్థసారధి కృతజ్ఞతలు తెలిపారు. నేడు మళ్ళీ ప్రధాని మోడీకి ఆంధ్రుల సెంటిమెంట్ వివరించి, ప్రైవేటీకరణ ఆపించి, ఆర్థిక ప్యాకేజీ వచ్చేలా చేసిన సిఎం నారా చంద్రబాబునాయుడుకి ప్రత్యేక అభినందనలు, కృతజ్ఞతలు తెలియ జేస్తున్నాన్నారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి,శాసనసభ్యులు బడేటి రాధ కృష్ణయ్య (చంటి),నగర మేయర్ షేక్ నూర్జహాన్,ఎపిఎస్ ఆర్‌టిసి రిజినల్ చైర్మన్ రెడ్డి అప్పల నాయుడు, ప్రభృతులు పాల్గొన్నారు.

# డయాలసిస్ సెంటర్ పనులు పరిశీలించిన మంత్రి రామానాయుడు

మొదటిపేజి తరువాయి

రామానాయుడు పలు సూచనలను చేశారు. వైద్యాధికారులతో పాటు ఇంజనీరింగ్ అధికారులు, మున్సిపల్ ప్రత్యేక అధికారి దాసి రాజు,మున్సిపల్ కమిషనర్ బి.విజయ సారధి, టిడిపి,బిజెపి ,జనసేన నాయకులు పాల్గొన్నారు.

# బిజెపి ప.గో.జిల్లా అధ్యక్షురాలుగా ఐనంపూడి శ్రీదేవి

మొదటిపేజి తరువాయి

వారి అడుగుజాడల్లో నడుస్తూ అంచలంచెలుగా నేడు భారతీయ జనతా పార్టీ పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షులుగా,2023 సం,భారతీయ జనతా పార్టీ తణుకు నియోజవర్గ కన్వీనర్‌గా, 2021సం,,మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలుగా, 2015 సం,,మహిళా మోర్చా రాష్ట్ర సెక్రటరీగా, 2013 సం,బేటి బచావో, భేటీ పడావో రాష్ట్ర కన్వీనర్ గా, 2012సం,,మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా బాధ్యతలు చేపట్టి పార్టీలో అజాతశత్రువుగా పేరుగాంచి భారతీయ జనతా పార్టీ పశ్చిమగోదావరి జిల్లా మహిళా అధ్యక్షురాలుగా ఐనంపూడి శ్రీదేవి ఎన్నిక కావడంపై పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఏజెన్సీ ప్రాంతంలో అక్రమ కట్టడాలు ఆపలేరా?

– సబ్ కలెక్టర్‌కు ఆదివాసీ నాయకులు ఫిర్యాదు

**రంపచోడవరం,మేజర్ న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతంలో అక్రమ కట్టడాలు ఆపలేరా? ఏజెన్సీ చట్టాలపై అవగాహన లేదా? చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడానికి అడ్డంకి ఏంటి? అని ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షులు తీగల బాబురావు ప్రశ్నించారు. ఏయస్సార్ జిల్లా రంపచోడవరం డివిజన్ పరిధిలో అక్రమ కట్టడాలు ఆగడం లేదని, వాటిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రంపచోడవరంలో ఐటీడీఏ గ్రీవెన్స్ లో సబ్ కలెక్టర్ కు ఫిర్యాదు చేశామని 'ఆదివాసీ సంక్షేమ పరిషత్' జిల్లా అధ్యక్షులు తీగల బాబురావు మంగళవారం తెలిపారు. గత కొన్ని నెలలుగా 1/70 చట్టం అమలులో ఉన్న అడ్డతీగల మండల కేంద్రం, డి. భీమవరం, దుప్పులపాలెం గ్రామాలలో గిరిజనేతరులు అక్రమ నిర్మాణాలు కడుతున్నారని, వాటిని నిలుపుదల చేసి, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ గ్రామ సచివాలయం స్థాయి నుండి, సబ్ కలెక్టర్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ఐటీడీఏ పీఓ స్థాయి వరకు ఎన్నో ఫిర్యాదులు ఇచ్చిందని, అయినా అధికారులు ఈరోజు వరకు ఎటువంటి చర్యలు చేపట్టలేదని, అధికారులు ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఏజెన్సీ ప్రాంతంలో చట్టాలు ఎలా అమలు జరుగుతాయని ఆయన ప్రశ్నించారు. ఏజెన్సీ ప్రాంతంలో 1/70 చట్టాన్ని అతిక్రమించి జరుగుతున్న అక్రమ కట్టడాలను అధికారులు ఆపలేరా? ఆ అధికారాలు మీకు లేవా? లేక ఏజెన్సీ చట్టాలపై మీకు అవగాహన లేదా? చట్ట ప్రకారంగా చర్యలు తీసుకోవడానికి మీకు ఉన్న అడ్డంకులు ఏంటి? అని అధికారులను ప్రశ్నిస్తున్నామన్నారు.

# ప్రజా విప్లవాలకు స్ఫూర్తి ప్రదాత లెనిన్

## – సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు దేగా ప్రభాకర్



**ఏలూరు,మేజర్ న్యూస్:** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఏలూరు ఏరియా సమితి ఆధ్వర్యంలో వి ఐ లెనిన్ 101వ వర్ధంతి కార్యక్రమం ఏరియా సమితి కార్యదర్శి ఉప్పులూరి హేమ శంకర్ అధ్యక్షతన ఆర్ఆర్ పేట స్ఫూర్తి భవన్‌లో జరిగింది. దేగ ప్రభాకర్,మన్నవ కృష్ణ చైతన్య లెనిన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు దేగ ప్రభాకర్ మాట్లాడుతూ ప్రపంచంలోనే మొట్టమొదటి సోషలిస్టు రాజ్యాన్ని స్థాపించిన మహనీయుడు లెనిన్ అని కొనియాడారు. ప్రపంచానికి కమ్యూనిజాన్ని మార్క్స్,ఎంగెల్స్ పరిచయం చేస్తే రష్యాలోని సామాజిక పరిస్థితులకు అనుగుణంగా కమ్యూనిజాన్ని మలచి సోషలిస్టు రాజ్య స్థాపన కోసం పోరాడి సాధించిన ఘనుడు లెనిన్ అని తెలిపారు. జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య మాట్లాడుతూ మార్క్స్,ఎంగెల్స్ వ్రాసిన సిద్ధాంతాన్ని కొన్ని మార్పులు,కూర్పులు చేసి,మార్చడం ద్వారా రష్యా పరిస్థితులకు దాన్ని అన్వయింప చేసి రష్యా విప్లవానికి దాన్ని తీర్చిదిద్దిన గొప్ప మహనీయుడు లెనిన్ అని కొనియాడారు. రాష్ట్ర సమితి సభ్యులు బండి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కారల్ మార్క్స్,ఫ్రెడరిక్ ఎంగెల్స్ 1847లో కమ్యూనిస్టు ప్రణాళిక రూపొందిస్తే 1871 ఫ్రాన్స్‌లో మొట్టమొదటి కమ్యూనిస్టు వ్యవస్థ రావడం జరిగింది. అది మూడు నెలలకే కుప్ప కూలిపోయిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏలూరు ఏరియా సమితి సహాయ కార్యదర్శి కురెళ్ళ వరప్రసాద్ జిల్లా సమితి సభ్యులు బళ్ల కనకదుర్గారావు, మావూరి విజయ, భజంత్రీ శ్రీనివాస రావు,ఎం.ఏ.హకీమ్,గొర్లి స్వాతి,మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు వర్కా శ్యామల, విద్యార్థి సంఘం నాయకులు ఎం క్రాంతి కుమార్, ఆలూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# వరి పైరుకు తెగులు - నీటిని పూర్తిగా తీసివేయాలి



**భీమడోలు,మేజర్ న్యూస్:** మండలంలోని పలు ప్రాంతాలలో వరి పైరుకు సల్ఫైడ్ ఇంజ్యూరీ వ్యాధి సోకినట్లు వ్యవసాయ అధికారి ఉషారాణి తెలిపారు. ఈ మేరకు పూళ్ళ దాని పరిసర ప్రాంతాలలోని వరి వ్యవసాయ క్షేత్రాలను ఏలూరు,ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఫణి కుమార్ మంగళవారం పరిశీలించారు. సదరు వ్యాధి సోకిన వరి పైరు వేళ్ళు నల్లగా మారుతాయని, దీనితోపాటు వ్యవసాయ క్షేత్రంలో నడిచినప్పుడు భూమిలో నుంచి బుడగలు వస్తాయని తెలిపారు. దీని నివారణకు వ్యాధి సోకిన వ్యవసాయ క్షేత్రంలోని నీటిని పూర్తిగా తీసివేసి నేలను సీమ నెరలు వచ్చేంతవరకు ఎండ పెట్టాలన్నారు. వ్యవసాయ క్షేత్రంలో సల్ఫర్ ఎరువులను వాడకూడదన్నారు. ఆ తరువాత వ్యవసాయ క్షేత్రంలో అవసరం మేరకు కొత్త నీరు పెట్టడాలని, బూస్టర్ డోస్‌గా పొటాష్ ను వాడాలని. సూచించారు.

# కొప్పర్రు,మల్లవరం గ్రామాల్లో పొలం పిలుస్తోంది



**నరసాపురం రూరల్, మేజర్ న్యూస్ :** మండలంలోని కొప్పర్రు, మల్లవరం గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు ఈ అనిల్ కుమారి పాల్గొని మాట్లాడుతూ వరి పైరులో జింకు లోప లక్షణాలు ఎక్కువగా ఉన్నదని,జింక్ నివారణకు ఆఖరి దమ్ములో ఎకరాకు 20 కిలోల జింక్ సల్ఫేట్ వేయాలి లేదా, పైరు పై జింక్ లోపం కనిపించగానే లీటరు నీటికి 2 గ్రాముల జింక్ సల్ఫేట్ చొప్పున కలిపి 5 రోజులు వ్యవధిలో 2,3 సార్లు పిచికారి చేయాలన్నారు. అవసరం మేరకు పురుగు మందులు వాడవలెను అని సూచించారు. మండల వ్యవసాయ అధికారి ఎం సామ్యూల్ జాన్సన్ మాట్లాడుతూ ప్రతి ఒక్క రైతు ఈ పంట నమోదు చేయించుకోవాలని, ఎరువుల యాజమాన్యంపై అవగాహన కలిగించి తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి సాధించే విధంగా రైతులకు సలహాలు సూచనలు అందించారు. డ్రోన్ ప్రాముఖ్యత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ అసిస్టెంట్ టి స్నేహ,ఎం మహాలక్ష్మి, రైతులు పోలిశెట్టి బాబా,ముక్కు శ్రీనివాసరావు,బాల వెంకటేశులు,మల్లాడి శ్రీను, ఏలూరు శ్రీనివాస తదితరులు పాల్గొన్నారు.

# 30వ తేదీ వరకు భీమడోలు రైల్వే గేట్ మూసివేత




**భీమడోలు,మేజర్ న్యూస్:** జాతీయ రహదారిని భీమడోలు గ్రామం మీదుగా వెళ్లే రాష్ట్రీయ రహదారితో అనుసంధానం చేసే రోడ్డుపై గల 361 నెంబర్ గేటు(భీమడోలు రైల్వే గేటును) రైల్వే ట్రాక్ అత్యవసర మరమ్మతుల కారణంగా ఈనెల 30వ తేదీ వరకు. మూసి వేస్తున్నట్టు రైల్వే అధికారులు తెలిపారు. వాస్తవానికి ఈ గేటును 20వ తేదీ ఉదయం 7గంటల నుంచి ట్రాక్ మరమ్మత్తులు కారణంగా మూసి వేస్తున్నట్టు రైల్వే అధికారులు తొలుత ప్రకటించారు. వివిధ కారణాలవల్ల ఈ కార్యక్రమాన్ని 21వ తేదీ ఉదయం ప్రారంభించారు. ట్రాక్ మరమ్మతులను దృష్టిలో ఉంచుకొని వివిధ వాహనదారులు, పాదచారులు, పశువుల పెంపకం దారులు ఈనెల 30వ తేదీ వరకు ప్రత్యామ్నాయ ఏర్పాటులు చేసుకోవాలని రైల్వే అధికారులు సూచించారు.

# కృత్రిమ అవయవాల పంపిణీ



**ఏలూరు,మేజర్ న్యూస్:** స్థానిక దొండపాడు నందు గల ఉమా ఎడ్యుకేషనల్ అండ్ టెక్నికల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న జిల్లా దివ్యాంగుల పునరావాస కేంద్రం ద్వారా అవసరమైన దివ్యాంగులకు కృత్రిమ అవయవాల పంపిణీ విభిన్న ప్రతిభావంతులు వయోవృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు బి.రామ్ కుమార్ ద్వారా పంపిణీ జరిగింది. బి.రామ్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో దివ్యాంగుల పునరావాస కేంద్రం ఉండడం చాల అవసరమని దీని ద్వారా దివ్యాంగులకు అవసరమైన కృతిమ అవయవాలు, పిజియో దేరపి, అడియోలజి, స్పీచ్ తెరఫ్ తదితర సేవలు ఉపయోగించుకోవలని సూచించారు. సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్.పీ రెడ్డి, మాట్లాడుతూ జిల్లా దివ్యాంగుల పునరావాస కేంద్రం ద్వారా ఇప్పటివరకు 570 మందికి పైగా కృత్రిమ అవయవాల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎ.డి ప్రసాద్ రావు,సంస్థ కోఆరినేటర్ డి శ్రీనివాస్ రెడ్డి ,ఆశాజ్యోతి హ్యాండీక్యాప్డ్ స్కూల్ ప్రిన్సిపాల్ మాధవిలత పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారికి సకాలంలో వైద్యం అందించాలి



**ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్:** స్థానిక శ్రీ శ్రీనివాస జూనియర్ ,డిగ్రీ కాలేజీలోని విద్యార్థిని విద్యార్థులకు ద్వారకాతిరుమల 2 జి ఎం ఎస్కే లక్ష్మీ సుజన జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు 2025 కార్యక్రమంలో భాగంగా గుడ్ సమారిటన్ గురించి విద్యార్థులకు వివరించారు. రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వారికి మొదటి గంట చాలా క్లిష్టమైన సమయం దీన్నే గోల్డెన్ అవర్ అంటారు గుడ్ సమారిటన్ అనగా రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారికి ఆ సంఘటనతో సంబంధం లేకపోయినా ఏ ప్రతిఫలం ఆశించకుండా సహాయం చేయు వ్యక్తి అని అర్థము రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారికి సకాలంలో వైద్య సహాయం అందక ఎక్కువ మంది చనిపోతున్నారు. ప్రాణాలు రక్షించడానికి ప్రజల భాగస్వామ్యాన్ని పెంచడం ప్రమాద బాధితులను, గాయపడిన వారికి సమయానుసారంగా వైద్యం అందించి వారి ప్రాణాలు రక్షించడం ఇవన్నీ కూడా గుడ్ సమిర్టన్ చేయగలరు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల ప్రిన్సిపాల్ సుస్మిత,ఇతర కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి పారా అథ్లెటిక్స్‌లో హీల్ విద్యార్థుల ఎంపిక



**ఆగిరిపల్లి,మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ పారా అథ్లెటిక్స్ అసోసియేషన్, ఎన్టీఆర్ జిల్లా విభాగం వారు మంగళవారం విజయవాడ ఇందిరా గాంధీ మునిసిపల్ స్టేడియంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి పారా అథ్లెటిక్స్ అర్హతా పోటీల్లో మండలంలోని తోటపల్లి గ్రామ శివారులో గల హీల్ అంధ పాఠశాల విద్యార్థులు పది మందికి,పది మంది ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ బి. సాయిబాబు తెలిపారు. రన్నింగ్,లాంగ్ జంప్, షాట్ పుట్, జవాలిన్ త్రో పోటీలలో రాష్ట్ర స్థాయికి ఎంపికైన కె.సునీల్, సి.హెచ్.ప్రవీణ్, సి.హెచ్. రోహిత్, సి.హెచ్. హరి, వై.ఆకాష్, జి. మధు,ఆర్. మోక్షజ్ఞ, జె. వరలక్ష్మి, వై. మాధురి, జె.దివ్య లను హీల్ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డా. కోనేరు సత్య ప్రసాద్, సి. ఈ. ఓ.కూరపాటి రాష్ట్ర స్థాయి పారా అథ్లెటిక్స్ లో హీల్ విద్యార్థుల ఎంపిక ఆంధ్రప్రదేశ్ పారా అథ్లెటిక్స్ అసోసియేషన్, ఎన్టీఆర్ జిల్లా విభాగం వారు ఈ రోజు విజయవాడ లోని ఇందిరా గాంధీ మునిసిపల్ స్టేడియం లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి పారా అథ్లెటిక్స్ అర్హతా పోటీల్లో మండలం లోని తోటపల్లి లో గల హీల్ అంధ పాఠశాల విద్యార్థులు పది మందికి పది మంది ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ బి. సాయిబాబు తెలిపారు. రన్నింగ్, లాంగ్ జంప్, షాట్ పుట్, జవాలిన్ త్రో పోటీలలో రాష్ట్ర స్థాయికి ఎంపికైన కె.సునీల్, సి.హెచ్. ప్రవీణ్, సి.హెచ్. రోహిత్, సి.హెచ్.హరి, వై.ఆకాష్, జి.మధు,ఆర్. మోక్షజ్ఞ, జె.వరలక్ష్మి, వై. మాధురి,జె.దివ్య లను హీల్ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డా.కోనేరు సత్య ప్రసాద్, సి.ఈ.ఓ.కూరపాటి అజయ్ కుమార్,సి.ఓ.ఓ. నున్న విజయ్, చీఫ్ ఇన్స్ట్రక్టర్ సుఖవాసి రుష్మంత్, ఫిజికల్ ఎడ్యుకేషన్ కోచ్ లు శ్రీనివాసరెడ్డి, నాంచారమ్మ, ఇంచార్జి కె. అబ్రహం తదితరులు అభినందించారు.

# రాష్ట్రంలో ఆదర్శ మున్సిపాలిటిగా పాలకొల్లు





– టిడ్కో గృహాలే నా తొలి ప్రాధాన్యత : మంత్రి రామానాయుడు

**పాలకొల్లు,మేజర్ న్యూస్:** రాష్ట్రంలో ఆదర్శ మున్సిపాలిటీలో ఒకటిగా పాలకొల్లు పురపాలక సంఘాన్ని తీర్చిదిద్దుతామని, టిడ్కో గృహాలే నా తొలి ప్రాధాన్యత అని రాష్ట్ర జలవనరులు శాఖ మంత్రి డాక్టరు నిమ్మల రామానాయుడు అన్నారు. మంగళవారం పాలకొల్లు పురపాలక సంఘం పరిధిలో క్రిస్టియన్ బర్రెల గ్రౌండు, బొండాడ వెంకటరాజు గుప్తా యన్టీఆర్ కళాక్షేత్రం నారా చంద్రబాబు నాయుడు ఉద్యానవనం,డాక్టరు ఏపిజే అబ్దుల్ కలామ్ హెల్త్ పార్కు దాసరి సాయిరాజు, మహాలక్ష్మి స్థాన ఘట్టం, కైలాస వనం తదితర పనులను సంబంధిత అధికారులతో కలిసి మంత్రి పరిశీలించారు. అనంతరం స్థానిక పురపాలక సంఘం కార్యాలయంలో సంబంధిత అధికారులతో మంత్రి రామానాయుడు సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. పట్టణంలో జరుగుతున్న పనులను ఒక్కొక్కటిగా రివ్యూ చేసి, ప్రస్తుత పురోగతిని, ఆయా పనుల అంచనా వివరాలను, పూర్తి అగుటకు కావలసిన నిధులు,ఇంకా పనులు పూర్తి అగుటకు ఎన్ని రోజులు పడుతుందని అధికారులను మంత్రి రామా నాయుడు అడిగి తెలుసుకున్నారు. పనులు చేయుటలో నిర్లక్ష్యం, అలసత్వం వహిస్తే సహించేది లేదని, బాధ్యతాయుతంగా పనిచేస్తూ నాణ్యత ప్రమాణాలతో పనులు పూర్తి చేయాలన్నారు. అనంతరం పాత్రికేయులతో మంత్రి రామానాయుడు మాట్లాడుతూ 2014–19లో టిడిపి ప్రభుత్వం కోట్లాది రూపాయలతో చేపట్టిన అభివృద్ధి పనులను గత ప్రభుత్వం నిర్లక్ష్యానికి, విధ్వంసానికి గురైన పనులను పూర్తిచేసేలా దృష్టి పెట్టామన్నారు. గత ప్రభుత్వ చెత్త పాలనతో 85 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను వారసత్వంగా ఇచ్చారని,వారి చేసిన పాపాలు మనకు శాపాలుగా మారాయన్నారు. టిడ్కో గృహాలను లబ్ధిదారులకు అప్పగించ కుండా బ్యాంకులో తాకట్టుపెట్టి 5వేల కోట్లను దారి మళ్లించి లబ్ధిదారుల నెత్తిన అప్పుబారం మోపిన ఘనత వారిదేనని అన్నారు. 80 శాతం పైన పూర్తయి ఉన్న టీడ్కో ఇళ్ళను వెంటనే పూర్తి చేసి నిరుపేదలకు అందచేయమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో, పురపాలక సంఘం ప్రత్యేక అధికారి దాసిరాజు, మున్సిపల్ కమీషనరు బి.విజయ సారథి,డిఇలు కె.రాజ్ కుమార్,టూరిజం డిఇ జి.సత్యనారాయణ, టిపివో కె.వీరబ్రహ్మం, నాయకులు గండేటి వెంకటేశ్వరరావు, పెచ్చెట్టి బాబు, ఉన్నమట్ల కబర్ధి, బోనం చినబాబు, జక్కంపూడి కుమార్, మహమ్మద్ జానీ, పొట్నూరి శ్రీనివాస రావు,ధనాని సూర్య ప్రకాష్, వట్టం గణేష్,బందెల భాస్కర రావు, మల్లంపల్లి పకీరు బాబు, జగ్గురోతు రాంబాబు,పీతల శ్రీనివాసు, ముప్పిరి సత్యనారాయణ, చినమిల్లి గణపతి రావు, టిడిపి,బిజెపి, జనసేన నాయకులు,ఇంజనీరింగు అధికారులు, వార్డు సచివాలయ, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కుష్టు వ్యాధిపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

– డాక్టర్ అడ్డాల ప్రతాప్ కుమార్



**పాలకొల్లు, మేజర్ న్యూస్:** లంకలకోడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో ప్రతి సచివాలయం నందు ఈనెల 20వ తారీకు నుంచి ఫిబ్రవరి రెండో తేదీ వరకు లెప్రసి వ్యాధిపై సర్వే చేస్తున్నట్లు డాక్టర్ ప్రతాప్ కుమార్ తెలిపారు. ఈ సర్వేలో ఎవరికైనా స్పర్శ లేని రాగి రంగు మచ్చలు ఉన్నయెడల ఆశ. ఏఎన్ఎంలు. హెల్త్ అసిస్టెంట్లు గుర్తించి పరీక్షల్లో ఎవరికైనా అనుమానిత కేసులు ఉంటే వైద్యాధికారి పారామెడికల్ అధికారి పరీక్షించి వారికి మందులు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ వ్యాధి లక్షణాలు చర్మంపై స్పర్శ లేని రాగి రంగు మచ్చలు. కనురెప్పలపై వెంట్రుకలు రాలిపోవుట. అరచేతులు అరికాళ్ళు స్పర్శ కోల్పోవుట. చేతుల నుండి వస్తువులు జారిపోవుట. కాళ్ల నుండి చెప్పులు జారిపోవుట. చేతి వేళ్ళు కాళ్ళ వేళ్ళు వంకర్లు తిరిగి అంగవైకల్యం వచ్చుట జరుగును అని డాక్టర్ ప్రతాప్ కుమార్ తెలిపారు ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం. నవ్య జీవన్ ఆరోగ్య విస్తరణ అధికారి గుడాల హరిబాబు పీహెచ్ఎన్ పి ఎలిజిబెత్, ఫార్మసిస్ట్ పీవీ స్వామి. స్టాఫ్ నర్సులు ముత్యవల్లి, సౌజన్య, సూపర్వైజర్లు జి ఉదయ్ చందర్.ఎస్ కె అమలేశ్వరరావు డి.కమల.ల్యాబ్ టెక్నీషియన్ ప్రసాదు.సిహెచ్ ప్రసాద్, లక్ష్మీనారాయణ,ఏఎన్ఎంలు. హెల్త్ అసిస్టెంట్లు ఎం ఎల్ హెచ్పిలు. ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,

# ఆర్థిక పెట్టుబడులు పై విద్యార్థులకు అవగాహన

## – అవగాహన సదస్సుకు హాజరైన విద్యార్థులు

**ఏలూరు,మేజర్ న్యూస్:** సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్ లిమిటెడ్,ఇన్వెస్టర్స్ ప్రొటెక్షన్ ఫండ్ భారతదేశంలోని పెట్టుబడిదారులకు ఆర్థిక పెట్టుబడుల పట్ల అవగాహన కల్పించి ప్రోత్సహించు కార్యకలాపములు నిర్వహించుటకు నిర్దేశించిన సంస్థ. మంగళవారం ఏలూరు పట్టణంలో విద్యార్థులకు పెట్టుబడి గురించి అవగాహన సదస్సును డిగ్రీ కళాశాలలో నిర్వహించారు. ఈ సదస్సులో విద్యార్థులకు ఆర్థిక పెట్టుబడుల పైన అవగాహన పెంపొందించుటపై దృష్టి సారించి, పెట్టుబడిదారులకు పెట్టుబడుల కు సంబంధించి నిర్ణయాలు తీసుకునే సాధికారతను కలిగించటమే కాక,పెట్టుబడి ప్రధాన సూత్రాలను విద్యార్థులకు వివరించటం జరిగింది. ప్రధానంగా అందరికి అర్థం అయ్యే రీతిలో ఈ కార్యక్రమం తెలుగు బాష లో వక్తలు నిర్వహించటం వలన ప్రాంతీయ పెట్టుబడిదారులకు అత్యంత సులభంగా పెట్టుబడులు అండ్ డిపాజిటరీ సేవల ప్రాథమిక అంశాలు అర్థం చేసుకునే వీలు కలిగినది. ఈ సదస్సుకు పెద్ద సంఖ్యలో విద్యార్థులు హాజరయ్యారు. పెట్టుబడిదారులను ఆత్మనిర్భర్ పెట్టుబదిదారునిగా తీర్చిదిద్దుతకు కావలసిన పరిజ్ఞానం, నైపుణ్యాతలను అందించాలనే లక్ష్యంతో ఈ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తుంది. గత



ఆర్థిక సంవత్సరం 2023–24లో దేశ వ్యాప్తంగా ఇంగ్లీషు, హిందీ,16 ఇతర ప్రాంతీయ బాషలలో పెట్టుబడిదారుల అవగాహన కార్యక్రమాలు నిర్వహించాడమే కాక సుమారు 1.45 లక్షల మంది పెట్టుబడిదారులకు చక్కని అవగాహన కలిగించి చేరువైయింది. పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం ఈ అవగాహన సదస్సులను ప్రాంతీయ బాషలలో నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలియచేసారు.

# ఉన్నతాధికారులకు విచారణ నివేదిక

– ఇంటర్మీడియట్ జిల్లా విచారణ అధికారి సాల్మన్



**ముదినేపల్లి ,మేజర్ న్యూస్ :** ఇటీవల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనపథకం ప్రారంభం సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఆలస్యంగా వచ్చి ప్రారంభించడంపై వచ్చిన ఫిర్యాదులు మేరకు విచారణ నిర్వహించారు. ఈసందర్భంగా టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ వీరమల్లు నరసింహారావు,ఎన్డిఏ నాయకులు, ప్రిన్సిపాల్తో సహా హాజరయ్యారు. మధ్యాహ్న భోజన పథకం ఆలస్యంగా ప్రారంభించడం పై ప్రిన్సిపల్ ఆలస్యంగా రావడం పై ఈ విచారణకు జిల్లా ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు విచారణ చేపట్టినట్లు స్థానికంగా ఉన్న సమస్యలు వారి దృష్టికి తీసుకెళ్తామని విచారణలో విచారణ అధికారి వివరించారు. టిడిపి నాయకులు, సర్పంచ్ పరసా విశ్వేశ్వరరావు పాల్గొన్నారు. విద్యార్థి విద్యార్థినిలను ,సిబ్బందిని సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

# వీఆర్వోకి నివాళులర్పించిన ఆర్డీవో దాసిరాజు



నరసాపురం రూరల్,మేజర్ న్యూస్ : మండలంలోనితూర్పుతాళ్ళు గ్రామరెవెన్యూ అధికారిగా పనిచేస్తున్న పల్లికొండ డేవిడ్ రాజు మంగళవారంఉదయం తూర్పుతాళ్ళు సచివాలయం నందు విధులలో ఉండగా గుండెపోటుతో మరణించారు.పార్థీవదేహాన్ని మొగల్తూరు దర్గా సెంటర్ సమీపంలోని వారి ఇంటికి తరలించారు. విషయం తెలుసుకున్న ఆర్డిఓ దాసి రాజు, తాసిల్దార్ రాజరాజేశ్వరి వారి నివాసానికి వెళ్లి వీఆర్వో కు నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి విధి నిర్వహణలో ఉండగా మృతి చెందటం బాధాకరమని, జిల్లా ఉన్నతాధికారులకు నివేదిక అందజేస్తామని ఆర్డీవో తెలిపారు. ఆర్ ఐ లక్ష్మీనారాయణ, వీఆర్వో సంఘం అధ్యక్షులు చిరంజీవి, ఇతర రెవెన్యూ సిబ్బంది నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

# సర్వే 100శాతం పూర్తి చేయాలి

: డి ఎల్ డి ఓ, ఎంపీడీవో



**నరసాపురం రూరల్, మేజర్ న్యూస్:** మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు మంగళవారం పంచాయతీ కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము నిర్వహించుచున్న ప్రతి సర్వే 100శాతం పూర్తి చేయాలని,ఏ సిబ్బంది అయినా సర్వేలు పూర్తి చేయు విషయమై అశ్రద్ధ చూపి ప్రభుత్వం వారి ఆదేశంలను దిక్కరించిన వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని డి ఎల్ డి ఓ ప్రభాకర్, ఎంపీడీవో జీవీఎస్ రామకృష్ణంరాజు కార్యదర్శులకు తెలిపారు. కొప్పరు గ్రామపంచాయతీ నందు నిర్వహించుచున్న ఆధార్ క్యాంప్ కు హాజరై పంచాయతీ నందు ఆరు సంవత్సరములు పిల్లలందరికీ తప్పనిసరిగా ఆధార్ నమోదు చేయవలసిందిగా, ప్రజలకు ఆధార్ నందు ఏ విధమైన మార్పులు ఉన్న సేవలు అందుబాటులో ఉంచి ఆదా ర్ నమోదు సేవలు పూర్తిస్థాయిలో నిర్వహించవలసిందిగా తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని పంచాయతీలకు చెందిన కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, అంగన్వాడీలు పాల్గొన్నారు.

# రక్తదానం ప్రాణ దానంతో సమానం : ప్రభుత్వ విప్ బొలిశెట్టి




### – రెడ్ క్రాస్‌కు మున్సిపాలిటీచే రూ.1లక్ష విరాళం

**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:** తాడేపల్లిగూడెం పురపాలక సంఘం ఆధ్వర్యంలో స్థానిక కార్యక్రమంలో రక్తదాన శిబిరాన్ని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ ప్రారంభించారు,రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదంలో రక్త స్రావం అయ్యి, సమయానికి రక్తం అందుబాటులో లేక అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. రక్తదానంతో మరొకరికి ప్రాణ దానం చేయవచ్చన్నారు.

మున్సిపాలిటీ రూ ఒక లక్ష రూపాయలు రెడ్ క్రాస్ సంస్థకు విరాళం అందించింది. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమీషనర్ ఏసుబాబు, మునిసిపల్ సిబ్బంది,పట్టణజనసేన పార్టీ అధ్యక్షులు వర్తనపల్లి కాశి,అడబాల నారాయణమూర్తి, పాలూరి వెంకటేశ్వర రావు, పైబోయిన వెంకటరామయ్య, పిడుగు రామ్మోహన్, మద్దాల మణికుమార్, దాగరపు నాగు, దాగారపు శ్రీను, నల్లగంచు రాంబాబు, చాపల రమేష్, గట్టింనాని,అడ్డగర్ల సూరి, బైయనపాలెపు ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.

# కొబ్బరి క్వింటాల్‌కు రూ.15వేలు కనీస మద్దతు ధర ప్రకటించాలి

### – ఎపి కొబ్బరి రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ శ్రీనివాస్ డిమాండ్



**ఏలూరు,మేజర్ న్యూస్:** కేంద్ర ప్రభుత్వం కొబ్బరికి ప్రకటించిన కనీస మద్దతు ధర కొబ్బరి రైతుకు ఏమాత్రం సరిపోదని, క్వింటాల్ కొబ్బరికి రూ. 15వేలు కనీస మద్దతు ధర ప్రకటించాలని ఆంధ్రప్రదేశ్ కొబ్బరి రైతుల సంఘం రాష్ట్ర కన్వీనర్ కె.శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మంగళవారం ఏలూరు అన్నే భవనంలో సంక్షోభంలో కొబ్బరి సాగు – కొబ్బరి రైతుకు కనీస మద్దతు ధర అంశంపై నిర్వహించిన కొబ్బరి రైతుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2024లో మిల్లింగ్ కొబ్బరికి క్వింటాల్‌కు కనీస మద్దతు ధర రూ.11,160 ఉండగా 2025కు రూ.422లు పెంచి రూ.11,582 గాను, 2024లో బంతి కొబ్బరి క్వింటాల్‌కు రూ.12 వేలు ఉంటే 2025కు రూ.100లు పెంచి రూ.12,100గా కేంద్ర ప్రభుత్వం కొబ్బరి కనీస మద్దతు ధరలు ప్రకటించిందని చెప్పారు. కొబ్బరి సాగుకు పెరిగిన ఖర్చుల రీత్యా,తెగుళ్లు ఇతర కారణాల వలన తగ్గిన దిగుబడి రీత్యా ఈ మద్దతు ధర రైతుకు ఏమాత్రం సరిపోదని ఆవేదన వ్యక్తం చేశారు.

తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలలో కొబ్బరి దిగుబడులు తగ్గిపోవడంతో ప్రస్తుతం ప్రైవేటు మార్కెట్‌లో ఒక్కో కొబ్బరికాయకు రూ.13 నుండి రూ.16లు ధర వస్తున్నా ఈ ధర నిలకడ కాదని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం స్వామినాథన్ కమిషన్ సిఫార్సులకు అనుగుణంగా కొబ్బరికి కనీసం మాత్రం ధర పెంచాల్సిన అవసరం ఉందన్నారు. నాఫెడ్, ఆయిల్ ఫెడ్ కొనుగోలు సంస్థలు సక్రమంగా పనిచేయడం లేదని, కొబ్బరి ధర పడిపోయిన సందర్భాలలో రైతుల నుండి కొబ్బరిను సేకరించే చర్యలు చేపట్టడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ కొబ్బరి రైతుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బొల్లు రామకృష్ణ,గుదిబండి రమేష్ రెడ్డి పలువురు కొబ్బరి రైతులు పాల్గొన్నారు.

# దుకాణ సముదాయాల వద్ద సీసీ కెమెరాలు





### – వాణిజ్య,వర్తక సంఘాలతో డీఎస్పి శ్రావణ్ కుమార్ సమావేశం

**ఏలూరు,మేజర్ న్యూస్:** జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివకిషోర్ ఆదేశాలపై ఏలూరు డిఎస్పి డి శ్రావణ్ కుమార్,వన్ టౌన్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ వారి సిబ్బందితో స్థానిక బులియన్ మర్చంట్ కల్యాణ మండపం నందు వాణిజ్య వర్తక సంఘాల వారితో సిసి కెమెరాలు ఉపయోగాలను గురించి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో డిఎస్పీ డి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ దుకాణ సముదాయాలు వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని లోనికి ప్రవేశించే సమయంలోనూ,బయటకు వెళ్లే సమయాలలో సీసీ కెమెరాలలో డేటా నిక్షిప్తమయ్యేలగా చూడాలని, బంగారు వర్తక సంఘాల వారు బంగారాన్ని కొనుగోలు చేసిన లేదా తాకట్టు పెట్టిన సదరు బంగారం యజమాని సమాచారాన్ని తెలుసుకోవాలని అన్నారు. దుకాణాలకు ఎదురుగా ట్రాఫిక్‌కు ఇబ్బంది కలగకుండా వర్తక సంఘాల వారు మెయిన్ బజార్లో 3 రోజులు ఒకవైపు వాహనాలు పార్కు చేసేలాగా మరియేక 3 రోజులు వేరొక వైపు వాహనాలను పార్కు చేసే విధంగా ఏర్పాటు చేసుకొని,ట్రాఫిక్‌కి అంతరాయం కలగకుండా చూడాలని తెలిపారు. ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు సంచరిస్తున్నట్లుగా భావించిన పోలీస్ స్టేషన్‌కు గాని డయల్ 112 కు సమాచారాన్ని తెలియచేయాలని సమాచారం అందుకున్న పది – పదిహేను నిమిషాలలో ఆ వ్యక్తుల వివరాలుపై విచారణను చేస్తామని, ఎవరైనా సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకుంటే వెను వెంటనే 1930కి సమాచారం అందించిన యెడల బాధితులకు సహాయం అందించబడుతుందని,ఎవరైనా సెల్ ఫోన్లను పోగొట్టుకున్న ఎడల సమాచారాన్ని ప్రజలు వెను వెంటనే 9550351100కు మీ ఫోన్ ఆధారాలను,ఫోన్ నెంబరు ఐ.ఎం.ఈ నెంబర్‌లను తెలియచేస్తే వెంటనే ఫోన్లను దర్యాప్తు చేసి సెల్ ఫోన్ దారులకు అందించడం జరుగుతుందని, నేర నియంత్రణ కొరకు పోలీసు వారు తీసుకున్నటు వంటి చర్యలకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో వర్తక సంఘం గౌరవ అధ్యక్షుడు పైడేటి రామారావు అధ్యక్షులు తమ్మనమధుసూదన్ రావు,సెక్రెటరీ నంగులూరు సత్యనారాయణ, సెక్రెటరీ కొనకల్ల దామోదర్, మద్దాల మురళి, జాయింట్ సెక్రెటరీ వన్నెమ రెడ్డి మహేష్ ,భాస్కర మణికంఠ ,ట్రెజరర్ కనిగొల్ల మల్లికార్జున రావు,వర్తక సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## విక్రమ్ కిషోర్ బిజెపి జిల్లా అధ్యక్షులుగా ఎన్నిక పట్ల హరికృష్ణ హర్షం



**ఏలూరు,మేజర్ న్యూస్:** దళిత సామాజిక వర్గానికి చెందిన చౌటపల్లి విక్రమ్ కిషోర్‌ని బిజెపి జిల్లా అధ్యక్షులుగా రెండోసారి నియమించడం పట్ల, సీనియర్ జాతీయ మాదిగ నేత, తెలుగు రాష్ట్రాల అసెంబ్లీ స్థానాల పెంపు సాధన సమితి జాతీయ కన్వీనర్ డాక్టర్ పొలిమేర హరికృష్ణ హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం ఉదయం బిజెపి జిల్లా కార్యాలయంలో నూతనముగా జిల్లా అధ్యక్షునిగా నియమితులు కాబడిన విక్రమ్ కిషోర్‌ని హరికృష్ణ మిత్ర బృందంతో కలిసి,కిరిట ధారణ చేసి, దుశాలువాతో సత్కరించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కిషోర్ పార్టీ పట్ల మక్కువ,అంకితభావం,పార్టీ పెద్దల పట్ల గౌరవం, ప్రజలతో మమేకమై, ప్రజా సత్సంబంధాలతో అనేక సంవత్సరాలుగా పార్టీలో క్రియాశీలకంగా పని చేయడం గర్వకారణమని, ఆయన సేవలను బిజెపి జాతీయ అధిష్టానం గుర్తించి రెండవసారి కూడా పార్టీ జిల్లా అధ్యక్షునిగా నియమిం చినందుకు బిజెపి జాతీయ అధిష్టానానికి మాదిగ,మాదిగ డప్పు కళాకారులు, చర్మకారుల సంఘాలు తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో నారపాము కిషోర్, సొంగ సుబ్బారావు, సిహెచ్ వెంకన్న, వేల్పుల జయరాజు, బడిపాటి రామకృష్ణ పొలిమేర దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ నగర్-శశి కాలేజ్ రోడ్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే బొలిశెట్టి



**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్ :** ఎన్నికల హామీలో భాగంగా తాడేపల్లిగూడెం పట్టణ ప్రజలకు కాలేజీ విద్యార్థిని విద్యార్థులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్. తాడేపల్లిగూడెం పట్టణంలోని గణేష్ నగర్–శశి కాలేజ్ రోడ్ 6.50 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో సి.సీ.రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించిన సందర్భంగా అక్కడ జరుగుతున్న పనుల నాణ్యత ప్రమాణాలను అధికారులతో కలిసి పరిశీలించారు. ఆయన వెంట తాడేపల్లిగూడెం పట్టణ జనసేన పార్టీ అధ్యక్షులు వర్తనపల్లి కాశి,అడబాల నారాయణమూర్తి, పాలూరి వెంకటేశ్వరరావు, పైబోయిన వెంకటరామయ్య, పిడుగు రామ్మోహన్, మద్దాల మణికుమార్, దాగరపు నాగు, దాగారపు శ్రీను,నల్లగంచు రాంబాబు,చాపల రమేష్,గట్టిం నాని,అడ్డగర్ల సూరి, బైయనపాలెపు ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.

## పాల ఉత్పత్తిదారులకు బహుమతులు



**ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్:** మండలంలోని తిమ్మాపురం గ్రామంలో పాలఉత్పతి దారుల సంక్షేమసంగం(విజయ డైరి)ఆధ్వర్యంలో రైతులకు బోనస్ పంపిణీ కార్యక్రమం సంఘం అధ్యక్షులు పాకలపాటి మధు బ్రహ్మాజీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పాల కేంద్రానికి నాణ్యమైన పాలు పోసిన రైతులకు ప్రోత్సాహక బహుమతులు అందజేయటంతో పాటు సంఘంకి వచ్చిన ఆదాయాన్ని రైతులకు బోనస్ రూపం లోపంపిణ చేశారు.ఈ కార్య క్రమంలో స్థానిక ఎంపిటిసి సభ్యురాలు కొయ్యాలమూడి వెంకట సరిత,మాజీ ఎంపీపీ యేపూరిదాలయ్య, మండల పార్టీ నాయకులు పోలినశ్రీను,గ్రామ పార్టీ అధ్యక్షులు గంటా శ్రీనివాసరావు, విజయ డెయిరీ మేనేజర్ మూర్తి, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# ఎస్వికెపి డిగ్రీ కళాశాలలో బాల వ్యాకరణం మూల సూత్రాల ధారణ





పెనుగొండ,మేజర్ న్యూస్: ఎస్వికెపి డాక్టర్ కెఎస్ రాజు ఆర్ట్స్ మరియు సైన్స్ కళాశాల అటానమస్ మంగళవారం గొప్ప చారిత్రాత్మక ఘట్టానికి వేదిక అయింది. తెలుగు భాషకు ప్రామాణిక వ్యాకరణంగా పేరుగాంచిన బాల వ్యాకరణం మూల సూత్రాల ధారణ కార్యక్రమం నిర్వహించబడింది. బాల వ్యాకరణం ప్రచురించబడిన నాటినుండి నేటి వరకు ఇలాంటి ధారణ కార్యక్రమం ఎప్పుడు జరగలేదని ఇదే మొట్టమొదటిసారని పోడూరు మండలం మినిమించిలిపాడు గ్రామం ప్రాథమిక ఉన్నత పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న ముక్కే హారిక బాల వ్యాకరణ అవధాన కార్యక్రమాన్ని నిర్వహించిందని కళాశాల ప్రిన్సిపాల్, కార్యక్రమానికి అధ్యక్షత వహించిన డాక్టర్ వై.వి.వి అప్పారావు తెలిపారు.ఈ కార్యక్రమానికి సహస్రవధాని డాక్టర్ కడిమెళ్ళ వరప్రసాద్ విచ్చేసి ప్రసంగించారు. ఇలాంటి కార్యక్రమం అపూర్వమని తెలుగు సాహిత్య చరిత్రలో గొప్ప ఘట్టమని అభివర్ణించారు. తాను నేటిదాకా 1100 అవధానాలు చేశానని, తన మొట్టమొదటి అవధానం ఈ కళాశాలలో 1978వ సంవత్సరంలో చేశానని తనలాగే హారిక ఉన్నత స్థానానికి చేరుకోవాలని దీవించారు. ఈ విద్యార్థిని తమ కళాశాల విద్యార్థులకు స్ఫూర్తిదాయకం కావాలని కళాశాల అధ్యక్షులు తాడి నాగిరెడ్డి అన్నారు.ఇలాంటి చారిత్రాత్మక ఘట్టం కళాశాలలో జరగటంతో కళాశాల ప్రతిష్ట పెరిగిందని ఆ చిరంజీవి భవిష్యత్తులో విద్యాభ్యాసానికి తాము పూర్తిగా సహకరిస్తామని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ కలిదిండి రామచంద్ర రాజు భరోసానిచ్చారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల పూర్వ తెలుగు విభాగాధిపతి డాక్టర్ రంకిరెడ్డి రామ మోహన రావు పర్యవేక్షించి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల జాయింట్ సెక్రెటరీ పెనుమత్స వెంకట సుబ్రహ్మణ్యం రాజు, మినిమించిలిపాడు సర్పంచ్ వీర్రాజు, ఆఫీస్ సూపరింటెండెంట్ సంకురాత్రి సూర్యనారాయణ ,తెలుగు అధ్యాపకులు కర్రి సురేష్ బాబు ,సుబ్బారావు, షేక్ అదంషా వివిధ కళాశాలలు, పాఠశాలల నుంచి తెలుగు ఉపాధ్యాయులు, అధ్యాపకులు,కళాశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పీడిత ప్రజల విముక్తికి సోషలిజమే మార్గం

**లెనిన్ ఆశయ సాధన కోసం పనిచేద్దాం : సిపిఎం జిల్లా కార్యదర్శి రవి**



**ఏలూరు,మేజర్ న్యూస్:** విశ్వ మానవాళి విముక్తి కోసం పోరాడి రష్యాలో మొట్టమొదటి దోపిడీ లేని కార్మిక రాజ్యాన్ని స్థాపించి మానవ సమాజానికి కొత్త మార్గాన్ని చూపించిన మహనీయుడు వీఐ లెనిన్ అని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి అన్నారు. మంగళవారం ఏలూరు ఉద్ద రాజు రామం భవనంలో మార్క్సిస్టు మహోపాధ్యాయుడు లెనిన్ 101వ వర్ధంతి కార్యక్రమం జరిగింది. మొదట లెనిన్ చిత్రపటానికి సీపీఎం జిల్లా నాయకుల పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. అనంతరం పెట్టుబడి- ప్రజాస్వామ్యం అంశంపై సెమినార్ నిర్వహించారు. ఈ సెమినార్ కు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పి.రామకృష్ణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎ.రవి మాట్లాడుతూ ఆనాటి సోవియట్ యూనియన్‌లో ఉన్న జార్ చక్రవర్తికి వ్యతిరేకంగా అనేక పోరాటాలు నిర్వహించి విప్లవ మార్గాన్ని చేపట్టిన వ్యక్తి లెనిన్ అని కొనియాడారు. ఆయన 54 సంవత్సరాల జీవితకాలంలో ఎక్కువ భాగం జైల్లో అజ్ఞాతంలో గడిపారని వివరించారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కె.శ్రీనివాస్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గుడిపాటి నరసింహారావు మాట్లాడుతూ నేటి ప్రజాస్వామ్యం నేతి బీరకాయలలో నెయ్యి చందంగా ఉంటుందన్నారు. ప్రజలకు ప్రజాస్వామ్య హక్కులు లేవన్నారు. సోషలిజంలోనే ప్రజలకు నిజమైన ప్రజాస్వామ్య హక్కులు వస్తాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు కె.రామాంజ నేయులు, వైయస్ కనకారావు,ఎం. ఇస్సాక్, కె.విజయలక్ష్మి, జె.గోపి,కె.లెనిన్, షేక్ కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

# వార్షిక ఫైరింగ్ ప్రాక్టీస్‌లో ఆయుధాల నైపుణ్యాల పరిశీలన





**కామవరపుకోట,మేజర్ న్యూస్:** జిల్లా 2025 వార్షిక ఫైరింగ్ ప్రాక్టీస్ కార్యక్రమాన్ని మంగళవారం జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్,జాయింట్ కలెక్టర్ ధాత్రి రెడ్డి ప్రారంభించారు. వార్షిక ఫైరింగ్ ప్రాక్టీస్‌లో ఆయుధాల నైపుణ్యాలను జిల్లా ఎస్పీ,పోలీస్ యంత్రాంగం పరీక్షించారు. జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో తడికలపూడి గ్రామంలోఉన్న ఫైరింగ్ రేంజ్‌లో జిల్లాలోని పోలీసు అధికారులు 2025 సంవత్సరంకు ఫైరింగ్ ప్రాక్టీస్ నిర్వహించారు. ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ వార్షిక ఫైరింగ్ ప్రాక్టీస్‌లో పాల్గొని పిస్టల్ ద్వారా ఫైరింగ్ సాధన చేశారు. పోలీసు అధికారులు తమ విధుల్లో భాగంగా వినియోగిస్తున్న ఆయుధాల పనితీరుపై పరిజ్ఞానం పెంపొందించు కోవాలని ఫైరింగ్ ప్రాక్టీస్‌లో పోలీసులు విధుల్లో వినియోగించే ఆయుధాలతో ఫైరింగ్ చేయించారు. ఫైరింగ్‌లో ప్రతి ఒక్కరు పాల్గొని మంచి మెళకువలు నేర్చుకోవాలన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసుల సేవలు చాలా కీలకమన్నారు. అత్యవసర సమయాలలో ప్రజల మాన,ధన,ప్రాణ రక్షణకై ఎల్లవేళలా సంసిద్ధులై ఉండాలన్నారు. ఫైరింగ్‌లో ప్రతిభ కనబరచిన పోలీసు అధికారులను ఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఎన్.సూర్య చంద్ర రావు,ఏ ఆర్ అదనపు ఎస్పీ ఎన్ఎస్ఎస్ శేఖర్,డిఎస్పీలు డి శ్రావణ కుమార్,యుగంధర్,ఎం వెంకటేశ్వర్ రావు, కెవివిఎన్‌వి ప్రసాద్,ఏ.ఆర్ డిఎస్పీ చంద్రశేఖర్,ఆర్.ఐ పవన్ కుమార్,ఇన్స్పెక్టర్లు, ఎస్ఐలు, జిల్లాలోని పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ చట్టాలపై అవగాహన పెంచాలి

**- జిల్లా న్యాయసేవాధికారి సంస్థ కార్యదర్శి రత్న ప్రసాద్**






**ఏలూరు,మేజర్ న్యూస్:** రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాల ప్రకారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ,జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.పురుషోత్తం కుమార్ ఆధ్వర్యంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాద్ మంగళవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ భవనము నందు "పర్యావరణ పరిరక్షణ" చట్టం పై సంబంధిత అధికారులతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి రత్న ప్రసాద్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ పొల్యూషన్ బోర్డ్ ఏలూరు వారు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఏలూరు వారు సంయుక్తంగా ఈ సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎప్పటికప్పుడు మారుతున్న సంబంధిత చట్టాల పైన అధికారులకు అవగాహన కలిగించాలని ఉద్దేశంతో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, కావున అధికారులు ఇటువంటి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని ప్రజలకు నాణ్యమైన ఉత్తమమైన సేవలు అందించాలని సూచించారు. ఆంధ్రప్రదేశ్ పొల్యూషన్ బోర్డ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె. వెంకటేశ్వర మాట్లాడుతూ ప్రభుత్వాలు పర్యావరణ పరిరక్షణ కోసం ఎన్నో పథకాలతో పాటు మార్గదర్శకాలను కూడా సంబంధిత అధికారులు చిత్తశుద్ధితో అమలుపరచాలని సూచించారు. ఘన వ్యర్థ పదార్థాలను సేకరించి విభజించి ఉపయుక్తమైన ఉత్పత్తులను తయారు చేయాలని సూచించారు. మున్సిపల్ కార్పొరేషన్ అదనపు కమిషనర్ మాట్లాడుతూ నగరంలో ఎప్పటికప్పుడు చెత్త సేకరించి నిర్మూలనకు ప్రతి అధికారి కృషి చేస్తున్నారని అలాగే ప్రజలకు పరిశుభ్రమైన నీటిని అందించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ సదస్సులో సంబంధించిన సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## శ్రామిక రాజ్యాన్ని స్థాపించిన గొప్ప సోషలిస్టు లెనిన్



**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:** కమ్యూనిస్ట్ ఉద్యమ పితామహుడు కారల్ మార్క్స్ అందించిన మార్క్స్ ఇజం వెలుగులో సోషలిస్టు విప్లవోద్యమం ద్వారా రష్యాలో శ్రమ దోపిడీ, ఆర్థిక అసమానతలు లేని తొలి శ్రామిక రాజ్యాన్ని స్థాపించిన గొప్ప సోషలిస్టు విప్లవ కారుడు లెనిన్ అని సీపీఐ పశ్చిమ గోదావరి జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు అన్నారు. సోషలిస్టు ఉద్యమనేత వి.ఐ. లెనిన్ శతవర్ధంతి ముగింపు సందర్భంగా మంగళవారం స్థానిక కపర్థి భవన్‌లో లెనిన్ చిత్రపటానికి పులమాల వేసి నివాళులర్పించారు. ఈసంద ర్భంగా భీమారావు మట్లాడుతూ రష్యాలో జార్ చక్రవర్తుల నియంతృత్వ, దోపిడీ పాలనకు వ్యతిరేకంగా రైతాంగాన్ని, కార్మికులను ఏకం చేసి విప్లవోద్యమాన్ని నిర్మించి జార్ చక్రవర్తుల అరాచక పాలన అంత మొందించి సోషలిజాన్ని సాధించి శ్రామిక రాజ్యానికి బాటలు వేసిన గొప్ప సోషలిస్టు విప్లవ కారుడు లెనిన్ అన్నారు. లెనిన్ విప్లవ పోరాట స్ఫూర్తితో ప్రపంచంలో అనేక దేశాల్లో విప్లవోద్యమాల ద్వారా సోషలిస్టు ప్రభుత్వాలు నెలకొల్పుకోవడం జరిగిందన్నారు.జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.సీతారాం ప్రసాద్,సీపీఐ పట్టణ కార్యదర్శి మండల నాగేశ్వరావు,దాస్యం రాము,మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి సికిలే పుష్పకుమారి,జిల్లా ఉపాధ్యక్షురాలు ఎన్.నాగలక్ష్మి, వడ్డాది మేరీ తదితరులు లెనిన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# దళిత మహిళా సర్పంచి పై వేధింపులు ఆగవా? ఎంత వివక్ష ?



కైకలూరు,మేజర్ న్యూస్, సర్పంచ్ దానం మేరీ రత్న కుమారి పంచాయతీ నిధులు దుర్వినియోగంపై తనపై వచ్చిన ఆరోపణలను ఖండిస్తూ తన చెక్ పవర్ రద్దు చేయడాన్ని తీవ్రంగా పరిగణిస్తూ పత్రిక ప్రకటన జారీ చేశారు. దళిత మహిళా సర్పంచుపై ఇంత వివక్షా! అని ఆవేదన చెందారు. చట్టాలు తెలియని జిల్లా పంచాయతీ అధికారులు వలన ప్రజా ప్రతినిధులకు తీవ్ర నష్టం జరుగుతోందన్నారు. కైకలూరు పంచాయతీ నిధులు దుర్వినియోగంపై సమగ్ర విచారణ చేయకుండా ఇచ్చిన డి.ఎల్.పి.ఓలు నివేదిక ఆధారంగా డీపీఓ తనకు సర్పంచ్ చెక్ పవర్ రద్దుకు షో కాజ్ జారిచేయడం ఏమిటని ప్రశ్నించావారు! అంకెల గారడీతో నిధులు దుర్వినియోగం అయ్యాయని ఎందుకు చెక్ పవ రద్దు చేయకూడదో అని తనను వివరణ కోరుతూ తప్పులు తడకలుగా స్పష్టత లేని షో కాజ్ జారీ చేస్తే ఎలా వివరణ ఇచ్చేది.. వివరణ తీసుకోకుండానే దళిత మహిళా సర్పంచ్ అయిన తన చెక్ పవర్ రద్దు చేసిన ఏలూరు డీపీఓ కొడాలి అనురాధ తీరు ముమ్మాటికీ కక్ష సాధింపేనని ఆవేదన వ్యక్తం చేశారు. దళిత మహిళలు టార్గెట్టుగా జరుగుతున్న డీపీఓ కార్యాలయం దందాలకు జిల్లా, రాష్ట్ర స్థాయి అధికారులు ఎప్పుడు చెక్ పెడతారో చూడాలి. డీపీఓ కార్యాలయం దందాలలో బలైన దెందులూరు, ద్వారకా తిరుమల సర్పంచులు తనలా దళిత మహిళా మహిళా సర్పంచులేనని. ఈ వివక్షకు ముగింపు లేదా అని వాపోయారు. త్వరలో జాలిపూడి, భీమడోలు దళిత మహిళా సర్పంచులపై వ్రేలాడుతున్న కత్తి అని,ఇంకా జిల్లాలో ఎంతమందిపై ఈ వివక్షా ఇంకా కొనసాగిపోతుందని మండిపడ్డారు. జీఓ 99కు లోబడి,పంచాయతీ తీర్మానం ఉండి, డీపీఓ అనుమతితో నిబంధనలకు లోబడి చేసిన ఖర్చును డీపీఓ నిధులు దుర్వినియోగంగా చూపించడం హాస్యాస్పదంగా ఉందని 20 మంది రిక్షా కార్మికులకు ఒక సంవత్సరం నకు రెండు కోట్ల 26 లక్షలు ఇచ్చినట్టు,నేను 2002 నుండి కైకలూరు సర్పంచ్‌గా పని చేస్తున్నట్లు,గ్రామ పంచాయతీ సర్పంచ్ ఖాతాను నా సొంత ఖాతాగా సృష్టించికనికట్టు మాయతో డీపీఓ అనురాధ షో కాజ్ ఇవ్వడంపై సర్పంచ్ ఆవేదన వ్యక్తం చేశారు. గుమస్తా పెట్టిన నోట్ ఫైలును కనీసం పరిశీలించకుండా తప్పుడు వివరాలతో ఇచ్చిన షో కాజుకు ఎలా వివరణ ఇవ్వాలో తెలియక 10 రోజులు సమయం అడగడం తప్పా! అని ప్రశ్నించారు. కాష్ బుక్, వొచర్స్, దస్త్రాలు పరిశీలించకుండా పంచాయతీ నిధులు దుర్వినియోగం చేసారనడం ముమ్మాటికీ జిల్లా అధికారుల అధికారదుర్వినియోగం అని. ఈ విషయంలో జిల్లా కలెక్టరును ప్రక్కదోవ పట్టించారేమోనని అనుమానం వ్యక్తం చేశారు. గత 20 సంవత్సరాల నుంచి పంచాయతీలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికుల సంక్షేమమే ప్రామాణికంగా నిబంధనల మేరకు నిధులు ఖర్చు చేసామే తప్ప ఒక్క రూపాయి నిధులు ప్రక్కదారి పట్టలేదని వివరణ ఇచ్చారు. సి.యఫ్.ఎం.ఎస్ ద్వారా ఖర్చు చేయవల్సిన పంచాయతీ నిధులు ప్రభుత్వ నిబంధనలు మేరకు పంచాయతీ కార్యదర్శి బిల్ మేకర్ కైకలూరు పంచాయతీలో సర్పంచుకు తెలియకుండా సర్పంచ్ ఒక్కర్నె మేకర్ , చెకర్ చేసి నిధులు ఖర్చు చేయించి పంచాయతీ అధికారులు చేసిన తప్పులను డి.ఎల్.పి.ఓలు విచారణ నివేదికలో పొందుపర్చకుండా జిల్లా కలెక్టరును, పంచాయతీ రాజ్ కమీషనరును తప్పుదోవ పట్టించిన జిల్లా పంచాయతీ అధికారులకు తెలిపారు. నిబద్ధత కలిగిన అధికారితో సమగ్ర విచారణ చేయిస్తే వాస్తవాలు తెలుస్తాయని సర్పంచ్ దానం మేరీ రత్న కుమారి అన్నారు. కానీ అవినీతి ఆరోపణలు, విజిలెన్స్ విచారణలు ఎదురుకుంటున్న డి.ఎల్.పి.ఓ చంద్రశేఖర్ చేసిన విచారణతో న్యాయం ఎలా జరుగుతుంది? ఉన్నత అధికారులు ఆలోచించాలని,ఏలూరు డిపిఓ నాకు ఇచ్చిన షోకాజ్ నోటీసుకు సమాదానం ఇవ్వడానికి వారం రోజులు సమయం ఇవ్వమని నిన్న జిల్లా కలెక్టర్‌ని కోరగా వారు నాకు సమయం ఇచ్చినా డిపిఓ కలెక్టర్ ఆదేశాలు ఖాతరు చేయలేదన్నారు. తప్పుడు నివేదికలు ఇచ్చిన అధికారులపై చర్యలు తీసుకోమని ప్రభుత్వ పెద్దలను కలవనున్నామని కైకలూరు సర్పంచ్ దానం మేరీ రత్న కుమారి ఆ ప్రకటనలో తెలియజేశారు.

# బిజెపి జిల్లా అధ్యక్షుడుగా విక్రమ్ కిషోర్ ఎన్నిక పట్ల హర్షం



**ఏలూరు, మేజర్ న్యూస్:** ఏలూరు జిల్లా బిజెపి అధ్యక్షులుగా రెండవసారి చౌటపల్లి విక్రమ్ కిషోర్ ఎన్నిక కావడం పట్ల టిడిపి రాష్ట్ర కార్యదర్శి, రాష్ట్ర మాల కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి ఆంజనేయులు, ఏలూరు మాజీ ఎంపీపీ లంకపల్లి మాణిక్యాలరావు హర్షం వ్యక్తం చేశారు.

మంగళవారం వారు విక్రమ్ కిషోర్‌ను కలిసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. బిజెపి జిల్లా అధ్యక్షులుగా రెండోసారి ఎన్నిక కావడం ఆయన పార్టీకి చేసిన కృషికి తగిన గుర్తింపు లభించిందని పేర్కొన్నారు.

# మత్స్యకారుల జీవనోపాధికి కూటమి ప్రభుత్వం తోడ్పాటు అందిస్తుంది



ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్



**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:** తాడేపల్లిగూడెం రూరల్ మండలం వెంకట రామన్నగూడెంలోని మైనర్ ఇరిగేషన్ చెరువుల నందు మంగళవారం ప్రధానమంత్రి మత్స్య సంపద యువజన పథకం ద్వారా చేప పిల్లల విడుదల చేయు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శాసనసభ్యులు ,ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ తాడేపల్లిగూడెం మండల పరిసర ప్రాంతాలలో ఉన్న మత్స్యకార కుటుంబాలకు జీవనోపాది, ఆర్థిక స్వావలంబన కల్పించడం కోసం ఈ రోజున కూటమి ప్రభుత్వం సహకారంతో జిల్లా మత్స్య శాఖ తాడేపల్లిగూడెం నియోజకవర్గ పరిధిలోగల 12 మైనర్ ఇరిగేషన్ చెరువుల నందు ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పథకంలో భాగంగా ప్రభుత్వం 40 శాతం సబ్సిడి వాటా 6 లక్షల కట్ల, రోహు, మ్రిగాలా చేప పిల్లలను విడుదల చేయడం జరిగిందన్నారు. తద్వారా ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం పేద మత్స్యకారుల సంక్షేమమే ధ్యేయంగా కృషి చేస్తుంది అని తెలిపారు. తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో గల 12 మైనర్ ఇరిగేషన్ చెరువులను మత్స్యకారుల జీవనభృతి కోసం ప్రభుత్వం నిర్దేశించిన నామమాత్రపు లీజుకి మత్స్యకారులకు ఇవ్వడం జరుగుతున్నదని చెప్పారు. జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మత్స్యకార కుటుంబాలకు జీవనోపాధి ఆర్థిక స్వావలంబన కల్పించుటకు ప్రభుత్వం కృషి చేస్తుంది అన్నారు. చేపలు మంచి పౌష్టిక ఆహారము అన్నారు. మన రాష్ట్రంలో నాలుగు కేజీల చేపల తలసరి వినియోగం 8 కేజీలకు పెరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఖతీబ్ కౌసర్ భానో,జిల్లా మత్స్య శాఖ అధికారి ఆర్‌వి ఎస్ ప్రసాద్, తాహాసిల్దార్ ఎం.సునీల్ కుమార్,మండల మత్స్య శాఖ అధికారి శివరామకృష్ణ, ఎంపీడీవో, నీటి సంఘం అధ్యక్షులు గౌతం రాజు, ఉపాధ్యక్షులు ఎం.వరలక్ష్మి కూటమినాయకులు తాడేపల్లిగూడెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ వలవల మల్లికార్జున్ రావు ,మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గొర్రెల శ్రీధర్,పరిమి రవికుమార్, ఈతకోట తాతాజీ,నరిసే సోమేశ్,కడప ప్రసాద్,అడబాల నారాయణ మూర్తి,పైబోయిన వెంకటరామయ్య,మద్దాల మణికుమార్, దాగారపు శ్రీను, నల్లగంచు రాంబాబు,చేపల రమేష్, గట్టిం నాని, అడ్డగర్ల సూరి, బైయనపాలెపు ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్‌బిఐ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమం



**ఏలూరు,మేజర్ న్యూస్:** రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమం మంగళవారం స్థానిక అశోక్ నగర్ ఏరియాలో ఉన్న శ్రీ గౌరీ కళ్యాణమండపం నందు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్ బి ఐ జిఎం ఆర్ కె మహాన పాల్గొన్నారు. కార్యక్రమంలో డిఆర్డిఏ పీడి ఆర్.విజయ రాజు,ఎస్ బిఐ రీజనల్ మేనేజర్ ఎన్.ప్రసాద్,జిఎం డిఐసి పి. సుబ్రహ్మణ్యేశ్వర రావు, యూనియన్ బ్యాంక్ డిప్యూటీ ఆర్ హెచ్ ఎస్. సంతోష్, నాబార్డ్ డిడిఎం టి.అనిల్ కాంత్,సెట్ వెల్ సిఇఓ కె.ఎస్.ప్రభాకర్, ఎల్డీఎం డి.నీలాద్రి, చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్ రీజనల్ మేనేజర్ యు.శ్రీదేవి, సైబర్ సెల్ ఎస్సై బి ఏం.వి.రాజా,ఇతర బ్యాంక్ ఆఫీసర్లు, విద్యార్థినులు, స్వయం సహాయక సంఘ సభ్యులు, రైతులు, ఎంఎస్ఎమ్ఈ లబ్ధిదారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్ బిఐ జిఎం ఆర్ కె మహన మాట్లాడుతూ బ్యాంకింగ్ సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించు కోవాలన్నారు. బ్యాంకింగ్ అంబుడ్స్‌మన్ గురించి ప్రతి ఒక్కరు తెలుసుకోవాలన్నారు. బ్యాంక్ సేవింగ్స్, బీమా పథకాలు, సైబర్ నేరాలు, ఆర్థిక అక్షరాస్యత,ఆర్థిక క్రమశిక్షణ ప్రాముఖ్యత గురించి వివరించారు.

# ఒలంపియాడ్ ఫైనల్ లెవెల్‌లో శ్రీ చైతన్య విద్యార్థుల హవా



**కైకలూరు, మేజర్ న్యూస్,** క్యాట్ ఒలంపియాడ్‌లో ఫైనల్ లెవెల్‌కి సంబంధించి కైకలూరు శ్రీ చైతన్య విద్యార్థులు అత్యుత్తమ ప్రదర్శనను కనబరిచారు. ఇందులో తొమ్మిది క్యాష్ ప్రైస్ లు, మ్యాట్-33, ఫ్యాట్-20, చాట్-39 మొత్తం 92 సెలెక్షన్స్ వచ్చాయి. మెరిట్ సర్టిఫికెట్స్ 92 గోల్డ్ మెడల్స్ 92 ప్రశంసా పత్రాలు సాధించారు. పాఠశాల ప్రిన్సిపల్ సురేంద్ర మాట్లాడుతూ ఒలంపియాడ్స్ కు రారాజు శ్రీ చైతన్య విద్యార్థులని తెలియజేసి, బహుమతులు గెలుచుకున్న విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పశ్చిమగోదావరి జిల్లా ఏజీఎం ఎస్ పార్థసారథి, ఏలూరు రీజినల్ ఇంచార్జ్ సిహెచ్ ఉదయ భాస్కర్, జోనల్ అకాడమిక్ కోఆర్డినేటర్ సిహెచ్ వెంకటేశ్వరరావు, పాఠశాల ఏవో పి దానయ్య , పాఠశాల సి ఇంచార్జ్ జి ఏసుబాబు, పాఠశాల డీన్ పీ నరేష్ కుమార్, విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శ్రీ పెద్దింటి అమ్మవారికి రాళ్ల హారం బహుకరణ



**కైకలూరు,మేజర్ న్యూస్,** కైకలూరు మండలం కొల్లేటికోట గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ పెద్దింటి అమ్మవారి దేవస్థానమునకు మాజీ మంత్రి ఆచంట శాసనసభ్యులు పితాని సత్యనారాయణ అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు పేటేటి పరమేశ్వర శర్మ వేదమంత్రాలతో ఆశీర్వదించారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి కే శ్రీనివాస్ అమ్మవారి ప్రసాదమును శాసనసభ్యులకు అందజేశారు. పందిరిపల్లె గూడెం గ్రామానికి చెందిన జయ మంగళ కొండలు సీతారామ అంజమ్మ దంపతులు,వారి కుటుంబ సభ్యులు శ్రీ పెద్దింటి అమ్మవారికి సుమారుగా 33 గ్రాముల బంగారం రాళ్ల హారం వస్తువును అమ్మవారికి బహుకరించినారు అని ఆలయ కార్యనిర్వా హణాధికారి ఒక ప్రకటనలో తెలియజేసినారు.

# అర్హత కలిగిన ప్రతీ పేదవాడికి స్వంత ఇల్లు





– అందించడమే ముఖ్యమంత్రి చంద్ర బాబు ఆశయం

– మార్చిలో లక్ష ఇళ్ళు పూర్తిచేసి గృహప్రవేశాలకు తాళాలు అందిస్తాం

**ఏలూరు,మేజర్ న్యూస్:** రానున్న 5 సంవత్సరాలలో రాష్ట్రంలోని అర్హత కలిగిన ప్రతీ పేదవానికి ఇల్లు అందించాలన్న ఆశయంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కృతనిశ్చయంతో ఉన్నారని, మార్చి లో లక్ష గృహాల నిర్మాణాలను పూర్తిచేసి, లబ్ధిదారులకు ఇంటి తాళాలు అందించే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చేపడతారని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. ఏలూరు మండలం పోణంగిలో ఎన్టీఆర్ గృహ లేఔట్ ను మంగళవారం స్థానిక ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి), జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, గృహ నిర్మాణ అధికారులతులతో కలిసి మంత్రి పరిశీలించారు.లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుగు కున్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు తమ ఇళ్లకు విద్యుత్ సౌకర్యం కల్పించాలని, త్రాగునీరు, డ్రైనేజి సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా లేఔట్లో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లా డుతూ ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం కింద అర్హులైన ప్రతీ నిరుపేదకు స్వంత గృహం అందించాలన్న ఆశయంతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఉన్నారని, వారి ఆశయాలకు అనుగుణంగా పనిచేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. మార్చిలోగా రాష్ట్రంలో లక్ష గృహాల నిర్మాణాలను పూర్తి చేసి, లబ్ధిదారులకు తాళాలు అందించే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చేపట్టను న్నారన్నారు. పోణంగి లేఔట్లో 7035 గృహాలకు గాను, 5667 మంది లబ్ధిదారులకు మంజూరు పత్రాలను మంజూరు చేయడం జరిగిందని, 875 ప్రారంభించారన్నారు. పోణంగి లేఔట్ లో మార్చ్ నాటికి రెండు వేల గృహాలు సిద్ధంచేయాలని మంత్రి గృహ నిర్మాణ శాఖ అధికారులను ఆదేశించారు. లేఔట్లలోని గృహాలకు విద్యుత్, త్రాగునీరు, డ్రైనేజి పనులను కాంట్రాక్టర్లు నిర్దేశించిన సమయంలో పూర్తిచేసేలా అధికారులు పర్యవేక్షించాలన్నారు. పనులు పూర్తికావడంతో అధికారుల పర్యవేక్షణ లోపం ఉంటె సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటానని మంత్రి హెచ్చరించారు. విద్యుత్ సమస్యలు కూడా పరిష్కరిస్తామన్నారు.ఏలూరు నియోజకవర్గంలో సుమారు 25 వేల ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలని పట్టుదలతో ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి కృషి చేస్తున్నారన్నారు. ఏలూ రు శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) మాట్లాడుతూ పేదప్రజల సంక్షేమానికి ముఖ్యమంత్రి కృషిచేస్తున్నారన్నారు. గత ప్రభుత్వం పేదలకు గృహాల నిర్మాణాన్ని నిర్లక్ష్యం చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికార ంలోకి వచ్చిన 6 నెలల్లోనే ఎన్టీఆర్ గృహ నిర్మాణాలను పట్టాలెక్కించి త్వరితగతిన పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటున్నదని అన్నారు. కార్యక్ర మంలో జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి, ఏలూరు నగర మేయర్ షేక్ నూర్జ హాన్ పెదబాబు,ఆర్టీసీ విజయవాడ రీజినల్ చైర్మన్ రెడ్డి అప్పలనా యుడు,ఆర్డీఓ అచ్యుత్ అంబరీష్, గృహనిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ సత్యనారాయణ, ఏలూరు నగరపాలక సంస్థ కమీషనర్ భానుప్రతాప్, తహసీల్దార్ శేషగిరిరావు, స్థానిక కార్పొరేటర్లు ప్రభృతులు పాల్గొన్నారు.

– కొమడవోలు లేఔట్ను పరిశీలించిన మంత్రి –

అనంతరం కొమడవోలులోని ఎన్టీఆర్ గృహ లేఔట్ ను మంత్రి పార్థసారథి అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు తమ లేఔట్లో విద్యుత్, మంచినీరు, డ్రైనేజి లు ఏర్పాటు చేయాలనీ కోరారు. లేఔట్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. తమ లేఔట్లో గృహ నిర్మాణ మెటీరియల్ ను కొందరు దుండగులు దొంగతనాలు చేస్తున్నారని ఫిర్యాదు చేయగా, కొమడవోలు ఎన్టీఆర్ గృహ కాలనీలో దొంగతనాలు నివారించడానికి పోలీస్ పెట్రోలింగ్ చేయాలనీ మంత్రి ఆదేశించారు. కొమడవోలు లేఔట్లో మార్చ్ నాటికి 1500 గృహాలు పూర్తి చేయాలనీ అధికారులను మంత్రి ఆదేశించారు.

# 29న జరగాల్సిన రెడ్ క్రాస్ సమావేశం వాయిదా

**ఏలూరు,మేజర్ న్యూస్:** ఈ నెల 29వ తేదీన ఉదయం 11. గంటలకు ఏలూరు ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి ప్రాంగణంలో గల ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, ఏలూరు జిల్లా శాఖ కార్యాలయంలో జరగవలసిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఏలూరు జిల్లా శాఖ సర్వసభ్య సమావేశం అనివార్య కారణాలవల్ల వాయిదా పడినదని జిల్లా కలెక్టర్ ,ప్రెసిడెంట్ 'ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఏలూరు జిల్లా వారు ఒక ప్రకటనలో తెలియజేసారు.

# రూ.1.46 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత





– ప్రజారోగ్యానికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత : మంత్రి పార్థసారథి

**ముసునూరు,మేజర్ న్యూస్:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజారోగ్యానికి పెద్ద పీట వేస్తుందని గృహ నిర్మాణ శాఖ,సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. మంగళవారం ముగ్గురు లబ్ధిదారులకు వైద్య ఖర్చుల నిమిత్తం 1.46 లక్షల రూపాయల విలువైన చెక్కులను అందజేశారు. ముసునూరు మండలము గుడిపాడు గ్రామానికి చెందిన ఎమ్,అంజయ్య,అక్కిరెడ్డిగూడెం, చెక్కపల్లి గ్రామానికి చెందిన ఇరువురు గతంలో వైద్యం చేసుకొని ముఖ్యమంత్రి సహాయ నిధిని రాష్ట్ర మంత్రిని కోరగా ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంగళవారం సాయంత్రం బాధితులకు సుమారు రూ,1లక్ష,46 వేల విలువచేసే చెక్కులను భాదితు లకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారథి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలనే సంకల్పంతో ప్రభుత్వం వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూనే మరో పక్క హార్ట్, కేన్సర్, కిడ్నీ వంటి ప్రాణాంతక వ్యాధులతో బాధపడే నిరుపేద రోగులకు వైద్య ఖర్చుల భారం పడకుండా సకాలంలో సీఎంఆర్ఎఫ్ ఫండ్ కింద నిధులు విడుదల చేస్తోందని తెలిపారు. అంతే కాకుండా ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారి ఆపరేషన్ల నిమిత్తం సమయానికి ఎల్ఓసీలు అందజేస్తూ వారి ప్రాణాలను కాపాడే ప్రయత్నం చేస్తున్నామన్నారు. ఇది ప్రజల ప్రభుత్వ మని, ప్రజల కష్టాల్లో అండగా నిలిచే నిజమైన మానవీయ ప్రభుత్వమని పేర్కొన్నారు. బడుగు బలహీన వర్గాలకు పేద ప్రజలకు పూర్తి ఆరోగ్య భద్రత మా ప్రభుత్వానిదని మంత్రి అన్నారు.ప్రజల ఆశలు,ఆకాంక్షలకు అనుగుణంగా పాలన అందించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్ర బాబునాయుడు కృతనిశ్చయంతో ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు తెలుగు దేశం, జనసేన,భాజపా, నాయకులు, రఘు, గణేష్, అది, బుజ్జియ్య, వెంకటేశ్వరరావు,ఎన్, సత్యం, స్థానిక ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

## 31 వరకు ఉచిత పశు వైద్య ఆరోగ్య శిబిరాలు : జిల్లా కలెక్టర్



**భీమవరం,మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం సూచనల మేరకు జిల్లాలో జనవరి 31 వరకు జిల్లా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత పశు ఆరోగ్య శిబిరాలను నిర్వహించడం జరుగుతుం దన్నారు. ఉచిత పశు ఆరోగ్య శిబిరాల్లో పశువులకు వైద్య చికిత్సలు, గర్భ కోస వ్యాధులు చికిత్స, వ్యాధి నిరోధక టీకాలు,నట్టల నివారణ మందులు పంపిణీ, పశు వ్యాధి నిర్ధారణ పరీక్షలు శాస్త్రీయ యాజమాన్యం పై అవగాహన సదస్సులు నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ అవకాశాన్ని జిల్లాలోని పశు రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.

## ఎన్డీయే ప్రభుత్వంలో గ్రామాల అభివృద్ధికి మహర్దశ

– రెండు గ్రామాలకు ఒకే రోజు రూ 5 కోట్లు పనులకు శ్రీకారం



**పాలకొల్లు,మేజర్ న్యూస్:** రాష్ట్రంలో ప్రజా కూటమి ప్రభుత్వం సంక్షేమం,అభివృద్ధి జోడు గుర్రాల్లా తీసుకు వెళ్ళుతున్నామని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. మంగళవారం పోడూరు మండలం వేడంగి,కొమ్ము చిక్కాల గ్రామాల్లో రూ 5 కోట్లతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజలు,శిలాఫలకాలాలను మంత్రి ఆవిష్కరించారు. అడుగ దుగునా ప్రజలు మంత్రికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ రాష్ట్రానికి పరిశ్రమలు, పారిశ్రామికవేత్తలు కలసి పెట్టుబడులు కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటిస్తున్నారని అన్నారు.యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు మెండుగా వస్తాయని, దేశ భవిష్యత్తు యువత చేతిలో ఉందన్నారు.

దేశంలో ఏ రాష్ట్రంలో చూసినా రూ 750 నుండి 2 వేలు రూపాయలు మాత్రమే పెన్షన్లు ఇస్తున్నారని, మన ఆంధ్రప్రదేశ్లో రూ 4 వేలు,రూ 6 వేలు,రూ 10 వేలు, రూ 15 వేలు రూపాయలు ప్రతి నెల 1వ తేదీ ఉదయాన్నే ప్రతి ఇంటికి వెళ్లి ఇస్తున్నామని అన్నారు.సాక్షాత్తు మన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు పేదలకు సేవలు కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటికి వెళ్లి పింఛన్లు అందజేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు యస్.యం.ఫాజిల్,యంపిడివో బి.మంగాకుమారి, డిఇలు కలవకోలను దుర్గారామ స్వామి,పి.శ్రీనివాస రావు, రామాయణం త్రిమూర్తులు, ఈవోపిఆర్డి కె.యం.వైభవతి, యంపిపి సబ్బితి సుమంగళి, జడ్పిటిసి సభ్యులు గుంటూరి పెద్దిరాజు,గ్రామ సర్పంచి చెల్లబోయిన పద్మ పార్వతి శారద,నాయకులు గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు, పాలవలస తులసీరావు, కోడి విజయ భాస్కర్, గ్రామ సచివాలయం సిబ్బంది, టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు కోటదిబ్బ సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ నిలిపివేత

**ఏలూరు,మేజర్ న్యూస్:** ఏలూరు 1 వ పట్టణం పరిధి లో గల కోటదిబ్బ సబ్ స్టేషన్ పరిధిలో 11కెవి కెనాల్ ఫీడర్ కరెంటు ట్రాన్స్ఫార్మర్ మరమత్తుల నిమిత్తం ఈనెల 22వ తేదీ బుధవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపదల చేయబడునని తూర్పుప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ఆపరేషన్ సర్కిల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.ఎం.అంబేద్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమయంలో కోటదిబ్బ సబ్ స్టేషన్ పరిధిలో గల వెన్నవల్లివారిపేట, నవాబ్ పేట, సత్యనారాయణ పేట, భావిశెట్టివారి పేట ,నల్లదిబ్బ , కెనాల్ రోడ్ పరిసర ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేయ బడునని. కనుక వినియోగదారులు సహకరించవలసినదిగా అంబేద్కర్ కోరారు.